


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 60 | 12-05-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## ప్రపంచంలోని ఏ శక్తీ భారతదేశాన్ని తలవంచేలా చేయలేదు

గాంధీనగర్: అక్షరకలం ప్రతినిధి

చారిత్రక సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం జరిగి 75 వసంతాలయిన సందర్భంగా గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లాలో నిర్వహించిన సోమనాథ్ అమృత్ మహోత్సవ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు పాల్గొన్నారు. 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి శక్తిమంతమైన సందేశం ఇచ్చారు. పోఖ్రాన్ అణుపరీక్షలను గుర్తుచేస్తూ భారతదేశ దృఢమైన రాజకీయ సంకల్పానికి ఇది ప్రతీక అని చెప్పారు. ప్రపంచంలోని ఏ శక్తీ భారతదేశాన్ని తలవంచేలా కానీ, అణిచివేయడం కానీ చేయలేదని స్పష్టం చేశారు. 'జాతి ప్రయోజనాలే సుప్రీం. ఎలాంటి ఒత్తిళ్లు మన సంకల్పాన్ని నీరుగార్చలేవు' అని మోదీ పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో భారతదేశం ఎలాంటి అంతర్జాతీయ ఒత్తిళ్లను కూడా లెక్కచేయలేదని, జాతీయ ప్రయోజనాలకే ఎప్పుడూ తొలి ప్రాధ్యానం ఉంటుందని చెప్పారు. సోమనాథ్ ఒక ఆలయం మాత్రమే కాదని దేశ దృఢ సంకల్పానికి ప్రతీక అని అభివర్ణించారు. సర్దార్ పటేల్ విజన్‌ను గుర్తుచేశారు. ధ్వంసం నుంచి నవనిర్మాణం వరకూ సోమనాథ్ జర్నీ చెక్కుచెదరని నాగరికతను ప్రతిబింబిస్తుందని చెప్పారు.

# అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి



- రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు వెళతామని మోడీ అన్నారు
- రాష్ట్ర ప్రాజెక్టుకు అనుమతులను మాత్రమే కోరాం
- రాష్ట్రప్రయోజనాల కోసమే నా పోరాటం
- బిజెపిని ఓడించి సిఎం అయిన వ్యక్తిని నేను
- బిజెపి అంటే..బ్రిటిష్ జనతా పార్టీ
- విభజించు పాలించడం బిజెపి రాజకీయం
- సర్ పేరుతో రాష్ట్రాల్లో చొరబడే యత్నం
- జెమిని సర్కస్‌లా బిజెపి ఎన్నికల విధానం
- మోడీ పాలన భావరాహిత్యంతో దేశానికి నష్టం
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం తప్పనిసరి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. అభివృద్ధి విషయంలో కలిసి పనిచేద్దామని ప్రధాని చెప్పారని.. తమ మధ్య జరిగిన చర్చ పూర్తిగా అభివృద్ధికి సంబంధించినదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ



హక్కుల కోసం తాము కేంద్రంతో పోరాడుతామని కూడా వ్యాఖ్యానించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ చిట్‌చాట్‌లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధి, మావోయిస్టుల సరెండర్‌లు, మహిళా రిజర్వేషన్లు, రీజినల్ రింగ్ రోడ్, బండి భగీరథ్ కేసు వంటి అనేక కీలక అంశాలపై స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం హెచ్‌ఐసీసీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

## బండి కుమారుడి కేసుపై సిఎం సీరియస్

### తక్షణమే విచారణకు డిజిపిని ఆదేశించిన రేవంత్

### సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపైన తక్షణమే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం ఆదేశించారు. మే 8న ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

2

## సాంకేతిక దినోత్సవం సందర్భంగా సిఎం శుభాకాంక్షలు



హైదరాబాద్,

జాతీయ సాంకేతి దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రజా ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం తెలిపారు. 'ప్రగతికి దారి చూపుతూ, భవిష్యత్తు తరాలకు ప్రేరణనిస్తున్న శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు, ఆవిష్కర్తలందరికీ 'జాతీయ సాంకేతిక దినోత్సవం' సందర్భంగా శుభాకాంక్షలు.

## సువేందు పిఎ హత్య కేసులో పురోగతి

### పోలీసుల అదుపులో బిహార్, ఉత్తర్ ప్రదేశ్‌లకు చెందిన ముగ్గురు

కోల్‌కతా అక్షరకలం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ రథ్ హత్య కేసులో పురోగతి సాధించారు పోలీసులు. బిహార్, ఉత్తర్ ప్రదేశ్‌లకు చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారణ నిమిత్తం అర్ధరాత్రి వేళ బెంగాల్‌కు తరలించినట్టు సమాచారం. నిందితులలో ఒకరు టోల్ ప్లాజా వద్ద యూపీఐ ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు చేయడంతో దర్యాప్తు అధికారులు వారి కదలికలను గుర్తించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరు బిహార్‌లోని బక్సర్‌కు చెందినవారు కాగా, మరొకరు యూపీలోని బల్లియా వాసి. అయితే.. అతను కూడా బక్సర్‌లోనే నివసిస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. కాగా.. బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లాలో ఈ నెల 6న రాత్రి.. సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ రథ్ దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. కోల్‌కతా నుంచి తన స్కార్పియో వాహనంలో వెళుతున్న చంద్రనాథ్‌ను దోరియా రహదారిపై హత్య చేశారు.



## ఆర్థిక పరిస్థితిపై దిగజారి మాట్లాడవద్దు

తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా టీవీకే చీఫ్ జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేసి 24 గంటలు గడవకముందే ప్రతిపక్షాలు ఆయనపై విమర్శలకు దిగాయి. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎంకే.స్టాలిన్ విజయ్ ప్రసంగాన్ని తప్పుబడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

2



## గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

2

### మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా

## గద్వాల విజయలక్ష్మి

సభ్యులుగా శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ మరో సభ్యురాలుగా చాకలి ఐలమ్మ మనవరాలు

2



## 13న పాలిటెక్నిక్ ప్రవేశ రీక్ష

### పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్,

రాష్ట్రంలో ఈనెల 13న నిర్వహించనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకుఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ,ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు వ్యవసాయ, ఉద్యానవన , వెటర్నరీ డిప్లొమా కోర్సుల ప్రవేశానికి ఉదయం 11 గంటల నుంఇ మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 56,494 మంది విద్యార్థులు, 49,945 మంది విద్యార్థినులు పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 293 పరీక్ష కేంద్రాను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు పరీక్ష సమయానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.



## జవాబుదారీదనం లేని ప్రధాని ప్రసంగం

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మోదీ జవాబుదారీతనాన్ని కోల్పోయారని అన్నారు.

# అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి

రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి

తీసుకు వెళతామని మోడీ అన్నారు

రాష్ట్ర ప్రాజెక్టుకు అనుమతులను మాత్రమే కోరారం

రాష్ట్రప్రయోజనాల కోసమే నా పోరాటం

బిజెపిని ఓడించి సిఎం అయిన వ్యక్తిని నేను

బిజెపి అంటే..బ్రిటిష్ జనతా పార్టీ

విభజించు పాలించడం బిజెపి రాజకీయం

సర్ పేరుతో రాష్ట్రాల్లో చొరబడే యత్నం

జెమిని సర్కస్‌లా బిజెపి ఎన్నికల విధానం

మోడీ పాలన భావరాహిత్యంతో

దేశానికి నష్టం

మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం తప్పనిసరి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. అభివృద్ధి విషయంలో కలిసి పనిచేద్దామని ప్రధాని చెప్పారని.. తమ మధ్య జరిగిన చర్చ పూర్తిగా అభివృద్ధికి సంబంధించినదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ హక్కుల కోసం తాము కేంద్రంతో పోరాడుతామని కూడా వ్యాఖ్యానించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ చిట్‌చాట్‌లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధి, మావోయిస్టుల సరెండర్‌లు, మహిళా రిజర్వేషన్లు, రీజినల్ రింగ్ రోడ్, బండి భగీరథ్ కేసు వంటి అనేక కీలక అంశాలపై స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం హెచ్ఐసీసీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. హెచ్ఐసీసీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధాని మోదీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాను ప్రస్తావించిన అభివృద్ధి అంశాలను ప్రధాని మోదీ అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర సహకారం అవసరమని, అదే విషయాన్ని మోదీ దృష్టికి తాను తీసుకెళ్లానని చెప్పుకొచ్చారు. 'నేను బీజేపీని ఓడించిన ముఖ్యమంత్రిని... కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందే' అని వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రాన్ని నిధులు అడగలేదని, తాము మాత్రం తెలంగాణ హక్కుల కోసం అడుగు తున్నామని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ప్రధాని మోదీ సమావేశం కావడం ప్రైవేట్ కార్యక్రమమని చెప్పుకొచ్చారు. అలాగే తమతో కలిసి రావాలన్న ప్రధాని మోదీ పిలుపును స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రధాని అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆయన పిలుపులో రాజకీయాలకు తావులేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో కేంద్రంతో కలిసి వెళ్లేందుకు తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. వికసిత్ భారత్‌లాగే విజన్ 2047 సాధనకు, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తామన్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలని తెలిపారు. తమ పార్టీలు, ఐడియాలజీ వేరైనా.. అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు.

ఎన్నోసార్లు కలిసినా.. కేంద్రం నుంచి ఆశించిన మద్దతు రాలేదని, 2 గంటలు సమయమిస్తే తమ ప్రణాళికలు ప్రధానికి వివరిస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వం 50 శాతం నిధులు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మెట్రో, సదరన్ పోర్ట్ రీజినల్ రింగ్ రోడ్ వంటి కొన్ని ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్‌లు, డిఫెన్స్ ల్యాండ్స్, మూసీ ప్రాజెక్టుకు ఏడీబీ నిధులు, నేషనల్ హైవేలకు అనుమతులు వచ్చినట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ పనులు ఆలస్యమయ్యాయని ఆరోపించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని తాను ప్రధాని మోదీని కోరగా ఆయన అంగీకరించారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీని 'బ్రిటిష్ జనతా పార్టీ'గా సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విభజించి పాలించడం ఆ పార్టీ సిద్ధాంతమని ఆరోపించారు. ముస్లింలు, క్రిస్టియన్లు, మావోయిస్టులు కూడా ఈ దేశ ప్రజలేనని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఖతం చేయడం వాళ్ల విధానమని విమర్శించారు. తమ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఒప్పించి జనజీవనంలో కలపడం కాంగ్రెస్ విధానమని వ్యాఖ్యానించారు. విదేశీ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. కేంద్రానికి స్పష్టమైన విధానం లేదన్నారు. జెమిని సర్కస్ లా బీజేపీ ఎన్నికల విధానం ఉంటుందని ఎద్దేవా చేశారు. అనుభవరాహిత్యం, అహంకారం వల్లనే దేశాన్నిసంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్‌ను బీజేపీ ఆయుధంగా ఉపయోగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పశ్చిమబెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారని ఆరోపించారు. కేరళంలో 3 సీట్లు, తమిళనాడులో ఒక సీటు మాత్రమే బీజేపీ గెలుచుకుందని ప్రస్తావించారు. ఏ రాష్ట్రంలో గెలవాలంటే అక్కడ ఎస్ఐఆర్‌ను ప్రయోగిస్తున్నారని ఫైర్



అయ్యారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రాలేదని.. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ పరిస్థితి ఏమిటని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రెండు సీట్లతో ప్రారంభమైందని..అక్కడికే వస్తుందని విమర్శించారు. కాంగ్రెస్‌ను మోదీ విమర్శిస్తే తనను విమర్శించినట్లేనని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు ఆశించిన మేరకు సహకారం లేదని చెప్పారు. బీజేపీకి ప్రజాస్వామ్యంపైన నమ్మకం లేదని మండిపడ్డారు. తమిళనాడులో అతిపెద్ద పార్టీకి ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ ఆహ్వానించకుండా నిర్లక్ష్యం ఎందుకు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ జపం చేయకుండా బీజేపీ బతకదని విమర్శించారు. తెలంగాణలో 818 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారని, దేశంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బుల్లెట్ కాదు బ్యాలెట్ అని కాంగ్రెస్ ఎప్పటి నుంచో చెబుతోందని, చివరకు మావోయిస్టులు కూడా అదే మార్గంలోకి వచ్చారని అన్నారు. మావోయిస్టుల లొంగుబాటుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని చెప్పారు. గణపతి వంటి నేతలు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే వైద్య సహాయం, ఆర్థిక సాయం కూడా అందిస్తామని తెలిపారు. దేశం కోసం కాంగ్రెస్ ప్రాణాలు ఇచ్చిందని ఉద్ఘాటించారు. రాజీవ్ గాంధీని చంపిన వాళ్లకు కూడా సోనియా గాంధీ క్షమాభిక్ష పెట్టారని ప్రస్తావించారు. ప్రధాని మోదీ మాట్లాడిన కొన్ని మాటలు దురదృష్టకరమని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. బంగారం కొనొద్దు, విమానాల్లో ప్రయాణం చేయొద్దని ప్రజలకు చెప్పడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. విదేశాంగ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రతిపక్షాల సూచనలు తీసుకోవాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని కేంద్రానికి సూచించారు. మోదీ అనుభవరాహిత్యం, అహంకారం వల్ల దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌ను దేనికి సంబంధం లేకుండా అమలు చేయడానికి అవకాశం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయొచ్చని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన 543 లోక్‌సభ సీట్లను దామాషా ప్రకారం చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. 50 శాతం పెంపు అనే దానికి కూడా ఎలాంటి ఫార్ములా లేదని చెప్పుకొచ్చారు. సీట్ల పెంపకంపైనే అందరికీ అభ్యంతరాలు ఉన్నాయని అన్నారు. జమిలి ఎన్నికలు 2029లో జరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన కేసు విషయంపై కూడా సీఎం స్పందించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మే 8వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదైందని, ప్రధాని మోదీ పర్యటన భద్రతా ఏర్పాట్ల కారణంగా విచారణ ఆలస్యమైందని వివరించారు. ఇప్పుడు దర్యాప్తు వేగవంతం చేశామని, సిట్ ఏర్పాటు చేశామని.. సీనియర్ మహిళా అధికారిని విచారణాధికారిగా నియమించినట్లు చెప్పారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని.. ఎవరినీ ఇప్పటివరకు వదిలిపెట్టలేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై కూడా సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఫిర్యాదు చేసిన ఆయనే తర్వాత ప్రభాకర్ రావును నీతిమంతుడని చెప్పారని గుర్తుచేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దగ్గర ఆధారాలు ఉంటే పోలీస్ కమిషనర్‌కు ఇవ్వొచ్చని.. మైక్‌ల ముందు స్టేట్‌మెంట్లు ఇవ్వడం వల్ల విచారణ జరగదన్నారు. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ తీసుకుని దొరికినా తాము వదల్లేదని తెలిపారు. ఖాళీగా ఉన్నామని కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసుల డ్యూటీ చేస్తామంటే ఎలా అని ప్రశ్నించారు. గడీలు బద్దలు కొడతానని గతంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పారని ప్రస్తావించారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అయినప్పటికీ తడిసిన ధాన్యాన్ని కూడా తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని చెప్పారు. పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తృత చర్చలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు వివరణ ఇచ్చే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. యూరియా కేంద్రం ఇవ్వాలని.. రాష్ట్ర ప్రభుత్వం పంచాలని తెలిపారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు అంశంపై ఇప్పటికే మహారాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మహారాష్ట్ర సీఎం స్పందించేలా చూడాలని ప్రధాని మోదీకి కూడా లేఖ పంపినట్లు చెప్పారు. రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రధాని పెద్దరికం వహిస్తే మంచిదని వ్యాఖ్యానించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ద్వారా కూడా చర్చలు జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## ఆర్థిక పరిస్థితిపై దిగజారి మాట్లాడవద్దు

### కొత్త సిఎం విజయ్‌కు స్టాలిన్ హెచ్చరిక

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

:తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా టీవీకే చీఫ్ జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేసి 24 గంటలు గడవకముందే ప్రతిపక్షాలు ఆయనపై విమర్శలకు దిగాయి. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎంకే.స్టాలిన్ విజయ్ ప్రసంగాన్ని తప్పుబడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక పనితీరును విమర్శించడంపై సీఎం విజయ్‌ను హెచ్చరించారు స్టాలిన్. అప్పులపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్న విజయ్ మాటల్ని తప్పుబట్టిన ఆయన.. అబద్ధపు ప్రచారాలు ఆపాలంటూ చురకలంటించారు. 'ప్రభుత్వం వద్ద డబ్బులేదని వెంటనే చెప్పడం ప్రారంభించవద్దు. డబ్బు ఉంది.. కావాల్సింది దానిని ప్రజలకు ఇవ్వాలనే సంకల్పం, పాలించే సామర్థ్యం. ఐదేళ్లుగా కొవిడ్, వరదల వంటి సంక్షోభాలు సహా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పోరాడుతూనే.. మేం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాం. 'గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పును వదిలేసి ఖజానాను ఖాళీ చేసింది' అనే ఆరోపణను మీ మొదటి ప్రసంగంలోనే ప్రస్తావించారు. నిజానికి రాష్ట్రంలో అప్పు పరిమిత స్థాయిలోనే ఉంది. ఫిబ్రవరి బడ్జెట్‌లోనే మేం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని స్పష్టంగా వివరించాం. ఆ విషయం మీకు తెలియదా? మీకు ఓటు వేసిన ప్రజలను మోసం చేసి.. విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేయవద్దు! 'ఆచరణాత్మకంగా సాధ్యమయ్యే వాగ్దానాలు మాత్రమే ఇస్తాను' అని చెప్పి అధికారంలోకి వచ్చిన మీరు.. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాలనను ప్రారంభిస్తున్నారు. మాలాగే మీరు కూడా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎలా నెరవేర్చాలనే మెళకువలను త్వరలోనే తప్పకుండా నేర్చుకుంటారని నమ్ముతున్నాను. మీకు ఓటు వేసిన ప్రజలతో పాటు నేనూ అదే ఆశిస్తున్నాను. మీ పాలనలో తమిళనాడు అభివృద్ధి ప్రస్థానం కొనసాగాలని మరోసారి నా శుభాకాంక్షలు!' అని తన సందేశాన్ని ముగించారు స్టాలిన్. కాగా.. కేంద్రంలో డీఎంకేకు చిరకాల మిత్రపక్షమైన కాంగ్రెస్ మద్దతుతో నిన్న(ఆదివారం) టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం విజయ్‌కు ఎక్స్ వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు స్టాలిన్. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విజయ్ సంతకం చేసిన ప్రకటనలను కూడా ఆయన స్వాగతించారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం వంటివి ప్రధాన ప్రకటనలలో ఉన్నాయి.

## జవాబుదారీదనం లేని ప్రధాని ప్రసంగం

### ఇలాంటి వారు దేశాన్ని నడపడం కష్టం

### ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మోదీ జవాబుదారీతనాన్ని కోల్పోయారని అన్నారు. ప్రజలు ఏం కొనాలో.. ఏం కొనకూడదో చెప్పే పరిస్థితికి మోదీ వచ్చారంటూ మండిపడ్డారు. తెలంగాణ సభలో మోదీ చెప్పినవి ప్రబోధాలు కావని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు అని అన్నారు. రాజీపడిన ప్రధాని మోదీ.. దేశాన్ని నడపడం కష్టమన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో సోమవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ప్రతిసారీ బాధ్యతను ప్రజలపైనే నెట్టేస్తున్నారని, ఆయన మాత్రం జవాబుదారీతనం నుంచి తప్పించుకు తిరుగు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తీవ్రంగా ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, యూరియా ధరలు అమాంతం పెరిగాయని తెలిపారు. రెండు నెలల నుంచి ప్రజలపై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, యుద్ధం కారణంగా వచ్చే నష్టాన్ని కేంద్రమే భరిస్తోందని వెల్లడించారు. క్లిష్ట సమయంలో దేశ ప్రజలు పెట్రోల్, డీజిల్ పరిమితంగా వినియోగించాలని కోరారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని.. వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్‌లు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా రవాణాను వినియోగించాలన్నారు. ఇవన్నీ కూడా ప్రజలను అప్రమత్తం చేసేవిగా లేవని రాహుల్ అన్నారు. కేవలం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమని అన్నారు.

## బండి కుమారుడి కేసుపై సిఎం సీరియస్

### తక్షణమే విచారణకు డిజిపిని ఆదేశించిన రేవంత్

### సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపైన తక్షణమే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం ఆదేశించారు. మే 8న ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేసు వివరాలను సీఎంకు డీజీపీ వివరించారు. ప్రధాన మంత్రి మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అంతా భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని తెలియజేశారు. కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని డీజీపీ ఆనంద్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. బండి భగీరథ్‌పై ఈనెల 8న పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓ ఫిర్యాదు వచ్చింది. తనను భగీరథ్ వేధిస్తున్నారని, పోక్సో కింద కేసు నమోదు చేయాలని ఓ మైనర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇప్పటి వరకు భగీరథ్‌పై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయనట్లు తెలుస్తోంది. ఈ అంశం తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రి కుమారుడిని ప్రభుత్వమే కాపాడుతోందంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడి కేసులో ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ కేసును సమగ్రంగా విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తూ తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు ప్రస్తుతం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఈ కేసు సున్నితమైనది కావడంతో దర్యాప్తును మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణలో కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. బాధితురాలు బాలిక కావడం, ఈ కేసులో ఉన్న ఆరోపణల తీవ్రత దృష్ట్యా విచారణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సిట్ బృందం ఇప్పటికే కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరించే పనిని ప్రారంభించినట్లు సమాచారం. పోలీసులు బాలిక స్టేట్మెంట్‌ను చట్టపరమైన నిబంధనల ప్రకారం రికార్డ్ చేశారు. ఈ ప్రకటన ఆధారంగా మరిన్ని అంశాలను వెలికి తీసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. విచారణలో భాగంగా సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా, డిజిటల్ ఆధారాలు కూడా పరిశీలించే అవకాశముంది. ఈ ఘటనపై హైదరాబాద్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై కేసు నమోదు చేశారు. బాలిక ఫిర్యాదు, ప్రాథమిక ఆధారాల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. పోలీసులు పోక్సో చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. బాలికకు సంబంధించిన కేసు కావడంతో చట్టపరమైన పక్రియలను అత్యంత జాగ్రత్తగా అమలు చేస్తున్నారు.

## మీ కొడుకు లైంగిక దాడి చేస్తే క్షమించవద్దు

### సంచలనంగా సునీతా కృష్ణన్ పోస్ట్

హైదరాబాద్,

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు బండి సాయి భగీరథ్ ఓ బాలికపై లైంగికదాడి యత్నానికి పాల్పడిన వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తున్నసంగతి తెలిసిందే. ఈ ఘటనలో బండి సాయి భగీరథ్‌పై హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. మరోవైపు ఈ కేసు విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను కూడా ఏర్పాటుచేసింది. ఈ క్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత, సంఘసేవకురాలు సునీతా కృష్ణన్ తల్లిదండ్రులకు సూచనలు చేస్తూ ట్వీట్ చేశారు. 'తల్లిదండ్రులందరినీ అభ్యర్థిస్తున్నా.. ఒక వేళ మీ కొడుకు లైంగిక దాడులు చేస్తే అతన్ని కాపాడే ప్రయత్నం చేయకండి. ఇలాంటి తప్పులు చేస్తే శిక్ష అనుభవించక తప్పదని వారికి తెలిసేలా చేయడం వల్ల సమాజానికి మీరు గొప్ప సేవ చేసినవారవుతారని' సునీతాకృష్ణన్ ట్వీట్ చేశారు. సునీతాకృష్ణన్ బండి సంజయ్ కుమారుడి కేసును గుర్తు చేస్తూ పరోక్షంగా చేసిన ఈ ట్వీట్ అందరినీ ఆలోచింప జేస్తుంది.

## గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

### రేవంత్ డైరెక్షన్‌లోనే కూల్చివేతలు

### కూల్చిన ఆలయం వద్ద పరిశీలించిన హరీష్ రావు

వరంగల్, అక్షరకలం ప్రతినిధి

లంకెబిందెల కోసమే పురాతమైన ఆలయాలను కూల్చివేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డికి కూల్చడం తప్ప కట్టడం రాదని శాసనసభ విపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వరంగల్ జిల్లా ఖానపురం మండలం అశోక్ నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన 800 ఏండ్ల చారిత్రక కాకతీయ కట్టడం శివాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గుప్త నిధుల కోసం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. స్కూల్ నిర్మాణం కోసం అయితే అర్ధరాత్రి తవ్వకాలు ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. గర్భగుడి కింద 24 అడుగుల లోతు తవ్వాకాలు చేపట్టారని పురావస్తు శాఖ తేల్చింది. ఆలయాల కూల్చివేతపై ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుంత్వం రాగానే దేవాదాయ శాఖ భూమి ప్రభుత్వ భూమిగా మారిందన్నారు. గుప్త నిధుల వేటలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారన్నారు. పేదల ఇళ్లతో పాటు గుళ్లను కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లాలో ఎన్నో ఆలయాలను పునరద్ధరించామని గుర్తు చేశారు. రామప్ప ఆలయానికి బీఆర్ఎస్ యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ధ్వంసం చేసిన శివాలయాన్ని పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ భాస్కర్, అరూరి రమేష్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## బండి కుమారుడిని ఎందుకు అరెస్ట్ చేయరు

### రేవంత్ కుమ్మక్కయ్యారన్న అనుమానం

### శాసన మండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బాలికపై లైంగికదాడి కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌ను పోలీసులు ఇంకా ఎందుకు అరెస్టు చేయడం లేదని శాసన మండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిరోజూ దేశం కోసం, ధర్మం కోసం పోరాడుతున్నానని చెప్పే కేంద్రమంత్రి, తన కుమారుడు అఘాయిత్యం చేస్తే ఏమీ జరగలేదని వెనకేసుకు రావడం దారుణమన్నారు. పైగా ఇంత జరిగాక కూడా ఆయన ఏమీ ఎరుగనట్లు ప్రధాని సభలో పాల్గొనడం సిగ్గుచేటన్నారు. 'బేటీ బచావో' అంటూ నినాదాలిస్తూ నీతి వాక్యాలు పలికే బీజేపీ నేతలు, తమ కేంద్రమంత్రి ఒక మైనర్ ఆడపిల్ల పట్ల చేస్తున్న కుట్రలను ఖండించాలన్నారు.

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి

### సభ్యులులుగా శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ

### మరో సహభ్యురాలుగా చాకలి ఐలమ్మ మనవరాలు

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు ప్రభుత్వం కొత్త నియామకాలు చేపట్టింది. మహిళా హక్కుల పరిరక్షణ, మహిళా సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం కీలకమైన తెలంగాణ మహిళా కమిషన్‌కు చైర్ పర్సన్‌గా మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని నియమించింది. అలాగే కమిషన్ సభ్యులుగా ప్రభుత్వం పలువురు ప్రముఖ మహిళలకు అవకాశం కల్పించింది. ఈ నియామకాల్లో తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవ, మహిళా హక్కుల ఉద్యమాల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంతచారి త్యాగం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నియామకంతో తెలంగాణ ఉద్యమ కుటుంబాలకు ప్రభుత్వం గౌరవం ఇచ్చినట్లయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను కూడా కమిషన్ సభ్యురాలిగా కాంగ్రెస్ సర్కార్ నియమించింది. చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆమె కుటుంబానికి ఈ నియామకంతో ప్రాధాన్యం సంతరించుకుంది. మహిళా కమిషన్ సభ్యులుగా శశికళ యాదవ్ రెడ్డి, సదాలక్ష్మి, రాధాభాయి, ఉజ్మా షకీరాలను కూడా ప్రభుత్వం నియమించింది. వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల సమస్యల పరిష్కారంలో కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు.



# జీవో నెం 17ను రద్దు చేయాలి

## అణగారిన వర్గాల కాంట్రాక్టర్ల గళం

## ప్రభుత్వంపై తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ధ్వజం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

తెలంగాణలో ప్రభుత్వ కాంట్రాక్టుల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, తక్షణమే ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెం. 17 పేద వర్గాల పొట్ట కొట్టేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.....గత ప్రభుత్వ హయాంలో దాదాపు 10 వేల మంది బహుజన కాంట్రాక్టర్లకు ఉపాధి లభించిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బడా కాంట్రాక్టర్లకు మాత్రమే పెద్దపీట వేస్తోందని వారు ఆరోపించారు. చేవెళ్ల, కామారెడ్డి డిక్లరేషన్లలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాజ్యాంగ సూత్రాలకు, సామాజిక న్యాయానికి పాతరవేస్తూ, అణగారిన వర్గాలను 'అడ్డ కూలీలుగా' మార్చే ప్రయత్నం చేస్తోంది, అని అసోసియేషన్ ప్రతినిధులు మండిపడ్డారు.

-ప్రధాన డిమాండ్లు ఇవే..

జీవో నెం. 17 రద్దు.. పేద వర్గాలకు అవకాశాలు దూరం చేస్తున్న ఈ జీవోను వెంటనే రద్దు చేయాలి. ?జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు.. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం వాటా కల్పించాలి. లోకల్ కాంట్రాక్టర్లకే ప్రాధాన్యం.. తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టులను కేవలం తెలంగాణకు చెందిన వారికే కేటాయించాలి. నిబంధనల సరళీకరణ.. టెండర్ నిబంధనలను సులభతరం చేయాలి. ఈఎండి సెక్యూరిటీ డిపాజిట్ నుండి మినహాయింపు ఇవ్వాలి. ప్రీ-బిడ్డింగ్ ఫీజుల రద్దు.. చిన్న కాంట్రాక్టర్లపై భారం పడకుండా ప్రీ-బిడ్డింగ్ మీటింగ్స్ ఎంట్రీ ఫీజులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లాలని కోరుతూ, ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. బడా కాంట్రాక్టర్ల సరుకు రవాణాను అడ్డుకుంటామని, క్షేత్రస్థాయిలో ప్రజల ఆగ్రహాన్ని ప్రభుత్వం చూడాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం, వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించి సామాజిక న్యాయాన్ని కాపాడాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ ధర్నాకు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, బీఎస్పీ నాయకులు తదితరులు మద్దతు తెలిపారు.



## చిట్యాల శివారులో గోవుల లారీ పట్టివేత

-52 గోవులను రక్షించిన పోలీసులు

-డ్రైవర్ పై కేసు నమోదు, లారీ సీజ్






అక్షరకలం చిట్యాల

నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గోవుల అక్రమ రవాణా గుట్టును పోలీసులు రట్టు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, అత్యంత క్రూరంగా తరలిస్తున్న 52 గోవులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎం. రవికుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారుజామున చిట్యాల రైల్వే స్టేషన్ ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వస్తున్న టీజీ 12 యు 6043 నంబర్ గల లారీని ఆపి తనిఖీ చేయగా, లోపల భారీ సంఖ్యలో గోవులు బయటపడ్డాయి. వీటిని హైదరాబాద్‌లోని ఒక గోవధశాలకు తరలిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు రవాణాకు ఎలాంటి అనుమతులు లేకపోవడమే కాకుండా, కనీస సౌకర్యాలు లేకుండా పశువులను అత్యంత హింసాత్మక రీతిలో లారీలో కుక్కి రవాణా చేస్తున్నారని తెలిపారు. రక్షించిన 52 గోవులను వెంటనే సురక్షితంగా చింతపల్లిలోని గోశాలకు తరలించామని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మున్నా ను అదుపులోకి తీసుకొని, ?ఈ అక్రమ రవాణాకు సంబంధించి డ్రైవర్‌తో పాటు దీని వెనుక ఉన్న ఇతర వ్యక్తులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రవికుమార్ స్పష్టం చేశారు.

## నూతన పట్టు వస్త్రలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి



అక్షర కలం, చౌటుప్పల్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోనికి చెందిన స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, ఉష శ్రీ దంపతుల కుమార్తెలు సాన్విక, క్రిత్య ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం నాగోల్ లో శుభం కన్వెన్షన్ లో నూతన వస్త్రలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్, ముద్దంగుల నరసింహ, దోనూరి జైపాల్ రెడ్డి, మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ప్రముఖ లాయర్ రాపర్తి వెంకటేశం, వార్డు మెంబర్ సూరపల్లి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, గునిగంటి రాజు గౌడ్, రిపోర్టర్ సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ లోడె రఘు గౌడ్

అక్షర కలం, (చౌటుప్పల్):

ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ లోడే రఘు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ కొర్ర కిషన్, ఏఎన్ఎం పుష్పలత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, ఆశవర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.





## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి అక్షర కలం



యాదాద్రి భువనగిరి జిల్లాలోని గిరిజన విద్యార్థిని/ విద్యార్థులు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ (రామంతపూర్ ఁ బేగంపేట) లో 1వ తరగతి ఇంగ్లీస్ మీడియంలో ప్రవేశము కొరకు అర్హులైన విద్యార్థిని/ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని/ విద్యార్థులకు కావలిసిన అర్హతలు (1) పుట్టిన తేదీ: 01.06. 2019 నుండి 31.05.2020 లోపు జన్మించి ఉండవలెను. (మున్సిపల్/తశీల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండవలెను). (2) తల్లిదండ్రుల వార్షిక ఆధాయము రూరల్ (గ్రామీణ) ప్రాంతాల వారికి రూ. 1,50,000/- అలాగే అర్బన్ (పట్టణ) ప్రాంతాల వారికి రూ. 2,00,000/- మించరాదు. (తశీల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండవలెను). (3) కుల దృవీకరణ పత్రము సంబందిత తశీల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండవలెను. (ఆధార్ మరియు రేషన్ కార్డ్ లు జిరాక్స్ కాపీలు జతచేయవలెను) (4) దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది. 18.05.2026 (5) లాటరీ డ్రా తేది. 22.05.2026. జిల్లా కలెక్టర్ యదాద్రి భువనగిరి గారి ఆద్వర్యములో డ్రా తీయబడును. కావున అర్హులైన విద్యార్థిని/విద్యార్థులు దరఖాస్తు ఫారములు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, యదాద్రి భువనగిరి గారి నుండి ఉచితముగా పొంది పూర్తి వివరములతో చివరి తేది. 18.05.2026 సా. 05-00 గంటల లోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, యదాద్రి భువనగిరి వారికి (2) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతచేసి సమర్పించవలెను. తదుపరి అందిన దరఖాస్తులు స్వీకరించబడవు. పూర్తి వివరములకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము ఫోన్ నెం: 9985956225 / 9849704132 / 7569833800 సంప్రదించగలరు.

## జనగణన తొలి దశను విజయవంతం చేయండి..---నల్గొండ మున్సిపల్ కమిషనర్

అక్షరకలం నల్గొండ

దేశ అభివృద్ధికి కీలకమైన జనగణన 2027 తొలి దశ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్గొండ మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర పిలుపునిచ్చారు. సోమవారం నుంచి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రారంభమైన "ఇండ్ల జాబితా, ఇండ్ల గణన పనులను ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని 20, 21, 22వ డివిజన్లలో ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న హెచ్.ఎల్.బి. డోర్ నంబరింగ్, ఎన్యూమరేషన్ ప్రక్రియను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేస్తూ.. పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా, కచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు.



మే 11 నుండి జూన్ 9 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ? ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు పూర్తి సమాచారం అందించి సహకరించాలి.

? ఈ సర్వే ఆధారంగానే భవిష్యత్తులో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి మౌలిక వసతులు, సంక్షేమ పథకాల రూపకల్పన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ కృష్ణవేణి, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఆఫీసర్ అఫీఫ్ ఉర్ రెహ్మాన్, సూపర్వైజర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీలతో పాటు బుడగజంగాలకు సంక్షేమ పథకాలు

వారందరికి గృహ వసతి కల్పించాల్సిందే


ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు

2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి,

చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలని సీఎం ఆదేశించారు. డిసెంబర్ నాటికల్లా మరో 2.38 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు జరగాలన్నారు. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో వివిధ సంక్షేమ శాఖలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, హౌసింగ్ వంటి అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలు, ఇళ్ల పట్టాల పంపిణీ, క్రమబద్ధీకరణ వంటి అంశాలపై కలెక్టర్ల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2 లక్షల మందికి ఇంటి జాగాలు అవసరం అవుతాయని అంచనా వేసినట్లు సీఎం తెలిపారు. 3 సెంట్లు గ్రామాలు, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందన్నారు. లబ్దిదారులు అంగీకరిస్తే.. ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఇళ్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు వస్తే కేబినెట్‌కు పంపాలని... ఆమోదిస్తామన్నారు. ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తి చేయగలిగితే.. విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. గుంటూరులో 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని సీఎం మాట్లాడతామన్నారు. కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తింప చేసే ప్రతి ప్రయోజనాన్ని బుడ గజంగాలకు వర్తించేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో బీసీ కులాల వెనుకబాటుతనం అధ్యయనం చేయడానికి ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. బీసీ హాస్టళ్లల్లో ఆర్వో యూనిట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని.. హాస్టళ్లకు మరమ్మతులు చేపట్టామని తెలిపారు. ముస్లిం జనాభా ఉన్న చోట 175 నియోజకవర్గాల్లోనూ రూరల్ ఆటోనగర్‌లు ఏర్పాటు చేస్తే ఓ పారిశ్రామికవాడ సిద్ధం అవుతుందని అన్నారు. వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఈ పారిశ్రామికవాడలను మైనారిటీల కోసమే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. లైవ్ లీ హుడ్ హబ్‌లుగా వీటిని అభివృద్ధి చేయాలని సూచించారు. జలధార, పశుగ్రాసం సహా వివిధ కార్యక్రమాలను కేంద్ర పథకాలతో ఇంటిగ్రేట్ చేసి అమలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అమెరికాకు బందీ అయి తీరాలా?

**ప్రపంచానికి ఇది ఒక పరివర్తనా దశ. లేదా సంధి కాలం. గతంలోని అనేక సామ్రాజ్యాలవలెనే, అమెరికన్ సామ్రాజ్యం కూడా శిధిలమై పతనమయే దశలోకి అడుగుపెడుతున్నది. ఆ పతనం ఇప్పటికిప్పు డు జరుగుతుందని కాదు. ఎప్పటికి జరిగేదీ జోస్యం చెప్పలేము. ఆ దశ మొదలైందన్నది మాత్రం ఎదురుగా కనిపిస్తున్న వాస్తవం. ఈ దశకు ఒక ప్రధాన కారణం అమెరికా అంతర్గత బలహీనతలు, ఒత్తిడులు, కోల్పోతున్న ఆధిక్యతలు. రెండవ ప్రధాన కారణం తక్కిన ప్రపంచం తన స్థాయిలో తాను క్రమంగా బలపడుతుండటం, స్వతంత్ర ధోరణులను అవలంబిస్తుండటం. గతంలో ప్రతి సామ్రాజ్య పతనం కూడా ఇదే మార్గంలో జరిగింది. అమెరికా అందుకు మినహాయింపు కాబోదు. ఆ సూచనలు పైన పేర్కొన్న విధంగా ఎదురుగా ఉన్నవే. అందువల్ల అమెరికాకు ప్రపంచం బందీ అయి తీరవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. ఈ సందర్భంలో భారతదేశం గ్రహించవలసింది చాలానే ఉంది. ఈ దేశంలో 1947 లో స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత గత సుమారు 80 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఎంత అభివృద్ధి సాధించవలసి ఉండెనో అంత సాధించలేదు. అదే సమయంలో ఇక్కడి సహజ వనరులు, ప్రజల శక్తియుక్తులు అపారమైనవి. నిజానికి కానక్కర లేదు. ఆధిపత్యం వేరు, బందీ కావటమనే స్థితి వేరు. ఈ తేడాను జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.**

అమెరికా అగ్రరాజ్యమన్నంత వరకు సందేహం లేదు. ఆర్థికంగా, సైనికంగా, శాస్త్ర సాంకేతిక రంగాలలో, రాజకీయ ప్రాబల్యం రీత్యా ఎవరికి ఎదురులేని బలం ఉంటే వారే అగ్రరాజ్యమవుతారు. ప్రస్తుతం ఆ స్థానంలో ఉన్నది అమెరికాయే. ఆ విధంగా వారు ప్రపంచంపై ఆధిపత్యం నెరపటం వేరు. అంతమాత్రాన వారేమీ చేసినప్పటికీ అందుకు ప్రపంచం బందీ అయితీరాలా? పైన పేర్కొన్న నాలుగు విధాలైన బలాలు అమెరికాకు చేకూరటం మొదటి ప్రపంచ యుద్ధకాలం నుంచి మొదలు కాగా, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాతనుంచి వేగం అందుకున్నాయి. బ్రిటన్, జర్మనీ, ఇటలీ వంటి సామ్రాజ్యాలు కనుమరుగయ్యాయి. ఆ నాలుగు బలాలకు తోడు ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్), రిజర్వ్ కరెన్సీగా డాలర్, స్విఫ్ట్ వ్యవస్థ ద్వారా అన్ని అంతర్జాతీయ చెల్లింపులు డాలరు మారకంలోనే జరగటం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 800 సైనిక స్థావరాల ఏర్పాటు, నాటో సైనిక కూటమి సృష్టి, తర్వాత కాలంలో ఆర్థిక సంస్కరణలు, అంతర్జాతీయ వాణిజ్య సంస్థ (డబ్లుటిఒ) స్థాపన వంటివి అమెరికాకు తిరుగులేని బలాన్ని తెచ్చిపెట్టాయి. ఐక్యరాజ్య సమితి వంటివి అన్ని దేశాలకు సభ్యత్వం ఉండే సంస్థలు అయినప్పటికీ అమెరికా కనుసన్నలలోనే పనిచేస్తూ వచ్చాయి. మరిన్ని కనుగొనండి వార్తల వీడియోలు ఈ-పేపర్ సబ్‌స్క్రిప్షన్ ఎడిటోరియల్ కంటెంట్ ాాశ్రీంశీ =ఝు - ఉద్యోగులపై ప్రభుత్వ విశ్వాసం 1991 లో సోవియెట్ యూనియన్ పతనం వరకు ద్విధ్రువంగా ఉండిన ప్రపంచం ఆ తర్వాత ఏకధ్రువంగా మారింది. విషయం ఏమంటే, 1945 నుంచి సుమారు 2010 వరకు అమెరికన్ అధ్యక్షులందరూ ప్రపంచంపై తమ ఆధిపత్య విధానాలను సాగించారు. తర్వాత 2010 నుంచి, డొనాల్డ్ ట్రంప్ 2025లో రెండవసారి అధికారానికి వచ్చే వరకు కూడా ఆయా అధ్యక్షుల కాలంలో కొంత తక్కువస్థాయిలోనైనా అమెరికా ఆధిపత్యం కొనసాగుతూ వచ్చింది గాని, ఇపుడు మనం చూస్తున్న విధంగా ట్రంప్ అనే ఒక అధ్యక్షుని చర్యలకు ప్రపంచం బందీగా మారలేదు. లేదా ఏ అధ్యక్షుడూ అట్లా మార్చ జాడ లేదు. ఇక్కడ ఒక వివరణ అవసరం. అమెరికా ఆధిపత్య స్థాయి 2010 నుంచి తగ్గుతూ వచ్చిందని చెప్పుకున్నాము. అట్లా తగ్గటానికి మూడు కారణాలున్నాయి. ఒకటి, 1991 లో సోవియెట్ యూనియన్ విచ్ఛిన్నం తర్వాత వేరే దేశంగా మిగిలిన రష్యా, వ్లాదిమిర్ పుతిన్ నాయకత్వంలో తిరిగి పుంజుకోవటం. ఆర్థికంగా, సైనికంగా రాజకీయ పలుకుబడి రీత్యా కూడా. ఆ క్రమంలోనే కొన్ని తూర్పు యూరప్, మధ్య ఆసియా దేశాలతో కలిసి ఆయన కొత్త కూటాలను నెలకొల్పగలిగారు. అమెరికా ఏకధ్రువ ప్రాబల్యంపై ఆ విధంగా కొంత నియంత్రణ ఏర్పడింది. ఇంచుమించు అదే దశనుంచి మొదలుకొని చైనా మహావేగంగా అభివృద్ధి చెందసాగింది. ఆర్థికంగా, సైనికంగా, శాస్త్ర సాంకేతిక రంగాలలో కూడా. దానికి తోడు బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్, షాంఘై కో ఆపరేటివ్ ఆర్గనైజేషన్, బ్రిక్స్ ఏర్పాటుతో పాటు తన ఆర్థిక, సాంకేతిక శక్తులతో అనేక ప్రపంచ దేశాలకు సహాయం చేయటం, అమెరికా ఏకధ్రువానికి బదులు బహుళ ధ్రువప్రపంచమనే నినాదాన్ని ముందుకు తేవటం, ఆ నినాదం పలు దేశాలను ఆకర్షించటం, కొన్ని దేశాలు స్వయంగా అభివృద్ధి చెందుతుండటం రెండవ కారణమైంది. ఇక మూడవది అమెరికా, యూరప్‌లతోపాటు వాటి మిత్రదేశాలలో 2008లో తలెత్తిన తీవ్రమైన ఆర్థిక సంక్షోభం. ఆ పరిణామం 1929 నాటి ఆర్థిక మాంద్యాన్ని ప్రపంచానికి గుర్తు చేసింది. దానితో, పాశ్చాత్య ప్రపంచపు ఆర్థిక విధానాలలో, వ్యవస్థలలో పెద్ద లోపాలే ఉన్నాయని, అవి మధ్య మధ్య బయటపడవచ్చుననే అభిప్రాయం తక్కిన దేశాలలో ఏర్పడింది. 2008 నాటి సంక్షోభ ప్రభావం రష్యా, చైనాలలో స్వల్పంగా తప్పలేకపోటాన్ని ప్రపంచం గమనించింది. అమెరికా, యూరప్, వాటి మిత్ర దేశాలు ఆ కాలంలో సాగించిన ఇరాక్, అఫ్ఘాన్, లిబియా తదితర యుద్ధాలు కూడా అమెరికాపై ప్రతికూల ప్రభావాలు చూపాయి. అమెరికాపై ప్రభావాన్ని చూపసాగాయి. ప్రభావం చూపటమంటే ఒత్తిడిని పెంచటం. ఒక్కమాటలో చెప్పాలంటే, ఒత్తిడులు పెరుగుతూపోవటం వల్లనే అమెరికా ప్రపంచంపై ఆధిపత్యం సాగించిన దశ నుంచి, ట్రంప్ హయాం వచ్చేసరికి ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రపంచాన్ని తన ప్రయోజనాల కోసం అన్నివిధాలా బందీగా మార్చుకొనజూసే దశకు వచ్చిచేరింది.



# రాష్ట్రంలో ఏనుగు ప్రభుత్వాన్ని స్థాపిద్దాం

## పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జిలు కాదాసి రవీందర్, వరికిల్ల మల్లేష్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 11:**

బహుజన బాంధవులందరూ ఏకంకండి, రాష్ట్రంలో ఏనుగు ప్రభుత్వాన్ని స్థాపిద్దామని పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జిలు కాదాసి రవీందర్, వరికిల్ల మల్లేష్ లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ ప్రాంగణంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షత జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జిలు కాదాసి రవీందర్, వర్కిల్ల మల్లేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో పార్టీని గ్రామ గ్రామాన నిర్మాణం చేయాలని మే 13వ తేదీన వరంగల్ జోన్ లో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ, జిల్లాలోని మూడు నియోజకవర్గాల కమిటీల నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బహుజన బాంధవులందరూ ఏకం కావాలని, రానున్నది ఏనుగు ప్రభుత్వమన్నారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గ ఇన్చార్జీలుగా బందారి రాజ్ కుమార్, పులాల రమేష్ లను నియమించారు. ఈ సందర్భంగా బందారి రాజ్ కుమార్ ని పెద్దపెల్లి పార్లమెంట్ ఇన్చార్జిల సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, జిల్లా ఈసి మెంబర్ నాగుల కిరణ్ బాబు. బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలి

## --- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,11)**



జిల్లాలో మహిళా సంఘాల మాదిరిగా కిశోర (15 నుంచి 18 సంవత్సరాల లోపు) బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ .ప్రియాంక ఆదేశించారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో ఎంత మంది కిశోర బాలికలు ఉన్నారు ?. వారిలో ఎంత మంది సంఘాల్లో ఉన్నారు? ఇంకా ఎంత మంది సంఘాలలో చేరలేదు అనే పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. స్నేహ సమ్మర్ క్యాంప్ క్యాలెండర్ ను విడుదల చేశామని, ఆ క్యాలెండర్ ప్రకారం కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఎంపీడీవోలతో సమన్వయం చేసుకుని ఎక్కువ కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయించాలని జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు కు సూచించారు. స్నేహ సమ్మర్ క్యాంప్ చాలా ముఖ్యమైనదని ఆమె తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు జరిగే మండలాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, తాను ఆ కార్యక్రమాలకు హాజరవుతానని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో విద్యా శాఖ, వ్యవసాయ శాఖలను పర్యవేక్షణ చేశానని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పనితీరు ఏ మాత్రం బాగా లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సెర్ఫ్ యాక్టివిటీస్ కూడా సంతృప్తికరంగా లేవని అసహనం వ్యక్తం చేశారు. అన్నింట్లో చివరి స్థానంలో ఉందన్నారు. కొత్త డీఆర్డీవో వచ్చాక స్వయంగా తానే సమీక్ష చేస్తానని ఆమె స్పష్టం చేశారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోనూ మరిన్ని కొత్త కొత్త కార్యక్రమాలు, వ్యాపారాలకు శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, డిపివో సుధాకర్ రెడ్డి, డీపీ ఎం, ఏపీఎంలు, సీ సీ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 11:**



జిల్లాలో ఆహార భద్రత శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, మంచిర్యాల ఎసిపి ప్రకాష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మరావు, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ వాసు రామ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మహేష్ లతో కలిసి ఆహార భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి ఆహార భద్రత శాఖ అధికారులు ఆహార నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని తెలిపారు. ప్రతి నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వివిధ యాజమాన్యాల క్రింద కొనసాగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరీక్షించాలని, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థలలో కలిగి ఉన్న ఆహారం కాల పరిమితి, నాణ్యత పరీక్షించాలని, సంబంధిత సంస్థలు కలిగి ఉన్న ధ్రువపత్రాలు పరిశీలించాలని, సరైన పత్రాలు లేని సంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదుల కొరకు 7981904028 నంబర్ లో సంప్రదించవచ్చుని, ఆన్ లైన్ లో హ్ట్ట్ప్://టశీంఏశీం.టంయిఱ.ప్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా సంబంధిత వివరాలతో పాటు ఫోటో అప్ లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం తర్వాత అంగన్వాడీలలో ఆహార నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో గత త్రైమాసికంలో మొత్తంగా 4 కేసులు నమోదు కాబడి 95 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఆహార భద్రత విషయంలో తప్పులను పునరావృతం చేస్తే ఆహార సంబంధిత లైసెన్స్ క్యాన్సల్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ శాంతియుతంగా జరుపుకోవాలి

**మందమర్రి, మే 11 అక్షర కలం:**



బక్రీద్ పండుగను మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బెల్లంపల్లి ఏసిపి తెలిపారు. సోమవారం పట్టణంలోని మందమర్రి సర్కిల్ పోలీస్ కార్యాలయంలో మాంసం విక్రయదారులు, గోరక్షక దళ సభ్యులు, వెటర్నరీ వైద్యులు, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ, ?నిబంధనల ఉల్లంఘన ఎట్టి పరిస్థితుల్లోనూ నిషిద్ధ జంతువులను వధించకూడదని, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వధించే జంతువులకు వెటర్నరీ వైద్యుల ద్వారా తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ధృవీకరణ పత్రం పొందాలని సూచించారు. ?పారిశుధ్యంపై జాగ్రత్తగా ఉండాలని, పండుగ సమయంలో వ్యర్థాలను రోడ్లపై వేయకుండా, మున్సిపల్ నిబంధనల ప్రకారం పారవేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టరుకు, నిర్వాహకులకు ఆదేశించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, స్వయంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని గోరక్షక సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ రమేష్, ఎస్ఐ నరేష్ లు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి



**అక్షర కలం సిద్దిపేట మే 11:**

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.సోమవారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలపై వినతులను జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 94 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

## నూతన ఆత్మ కమిటీకి దిశానిర్దేశం చేసిన పూజల హరికృష్ణ




**అక్షర కలం సిద్దిపేట మే 11:**

ఈ రోజు సిద్దిపేటలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నూతనంగా నియమితులైన ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణని, కమిటీ డైరెక్టర్లను సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో ఆత్మ కమిటీ కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పంటల ప్రోత్సాహక పథకాలు, సబ్సిడీలు, వ్యవసాయ యంత్రాల పంపిణీ, సాగునీటి సౌకర్యాలు, రైతు రుణాలపై అవగాహన కార్యక్రమాలను గ్రామ స్థాయిలో తీసుకెళ్లాలని కోరారు. అలాగే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా, మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపడేలా, ప్రకృతి విపత్తుల సమయంలో రైతులకు ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం అందేలా ఆత్మ కమిటీ ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని సూచించారు.ప్రతి గ్రామంలో రైతుల సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. నూతన ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పూజల హరికృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తామని, రైతు సమస్యల పరిష్కారానికి ముందుండి పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు పులగుర్ల రజిత, గణపురం సంతోషి, ఉమాదేవి, అఖిల, గూడెపు దేవలక్ష్మి, ఆ బాకీ సంగీత, బత్తుల స్రవంతి, ముతకాని పోచవ్వ, అదే రెడ్డి బాలయ్య, ఐరేని అంజిరెడ్డి, బొజ్జ రాజకుమార్, ఆడపు లక్ష్మీనారాయణ, మహమ్మద్ అజ్మత్ అలీ, రాకేష్ యాదవ్, బందెల కనకయ్య, మద్దూరి ఎల్లయ్య, ఎర్ర శ్రవణ్, నరాల బాబు, ఎర్రోళ్ల బాబు, రాచకొండ కనకయ్య, , ఉడుత ప్రశాంత్, గూడెంపు శ్రీనివాస్, శివరాత్రి తిరుపతి, పి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, టీఎంపీస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్, అశోక్, జనార్దన్ రెడ్డి, అనిల్ కుమార్,బుచెల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చింతగట్టు గరుడ ఆంజనేయ ఆలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు


**అక్షర కలం సిద్దిపేట మే11:**



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోతిమ్మాయిపల్లి ,కొనాయిపల్లి , కొండపాక మండలంలోని బందారం మూడు గ్రామాల శివారు సరిహద్దుల్లో చింతగుట్ట పై వెలసిన శ్రీ గరుడా ఆంజనేయ ఆలయంలో 74 అడుగుల ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం పూజా కార్యక్రమాలు రెండవ రోజు సోమవారం ఆలయ ధర్మకర్త బెజగం నర్మదా రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు గణపతి పూజ , పంచ వాక్య, పుణ్యా వచనం, మండపస్థితి, ఆహ్వాయిత దేవతాపూజనం, మన్య సూక్త హోమం, నవగ్రహ హోమం, స్థాపితం ,మండల హోమం, పలు పూజా కార్యక్రమాలు పురోహితులు శ్రీ పాద శర్మ , వారి బృందం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బెజగం నర్మదా -రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మంగళవారం రోజు హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున హోమం పూజ కార్యక్రమాలు అదేవిధంగా పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాలు , సాయంత్రం 4 గంటల తర్వాత విగ్రహం ఒంటెపై మరియు గుర్రం రథం శోభాయాత్రతో పాటు, బైక్ ర్యాలీ ఉంటుంది కావున పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# కోలుకుంటున్న నితీష్ కుమార్ రెడ్డి

ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఊరటనిచ్చే వచ్చింది. ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి గాయంపై జట్టు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరీ కీలక అప్‌డేట్ ఇచ్చారు. గత మ్యాచ్‌లో అనారోగ్యం కారణంగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో ఆడని నితీష్, బుధవారం పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వెట్టోరీ వెల్లడించారు. "ఈ ఉదయం నేను నితీష్‌తో మాట్లాడాను, అతను ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నాడు. ఈరోజు ప్రాక్టీస్ సెషన్‌లో కూడా పాల్గొంటాడు. రేపటి మ్యాచ్‌లో అతను ఆడతాడనే నమ్ముతున్నాం" అని కోచ్ మీడియాకు వెల్లడించారు. నితీష్ కుమార్ రెడ్డి గైర్హాజరీలో కేకేఆర్‌తో జరిగిన గత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ భారీ ఓటమిని చవిచూసింది. నితీష్ స్థానంలో జట్టులోకి వచ్చిన స్మరణ్ రవిచంద్రన్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటుతున్న నితీష్ జట్టులో ఉండటం ఎంతో కీలకమని కోచ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా గత అక్టోబర్‌లో తొడ గాయం, మెడ నొప్పితో బాధపడిన ఈ యువ ఆటగాడు, ఇప్పుడు కోలుకుని జట్టుకు బలాన్ని ఇస్తుండటం విశేషం. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. సన్‌రైజర్స్ 12 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ ఇరు జట్లకు ప్లే-ఆఫ్ బెర్త్ ఖరారు చేసుకోవడానికి అత్యంత కీలకం. ప్యాట్ కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ జట్టు, పంజాబ్‌ను ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలని పట్టుదలగా ఉంది. నితీష్ కుమార్ రెడ్డి తిరిగి రావడం ఆరెంజ్ ఆర్మీకి పెద్ద ప్లస్ పాయింట్ కానుంది.







# మరో వివాదంలో భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫొగాట్

భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫొగాట్ మరో వివాదంలో చిక్కుకున్నారు. డోపింగ్ నిరోధక నిబంధనల్లో భాగంగా 'వేర్ ఎబౌట్స్' (అందుబాటులో ఉండే సమాచారం) విఫలమైనందుకు అంతర్జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ ఆమెకు నోటీసులు జారీ చేసింది. 2025 డిసెంబర్ 18న ఔట్-ఆఫ్-కాంపిటీషన్ డోపింగ్ పరీక్ష కోసం అధికారులు ప్రయత్నించినప్పుడు వినేష్ ఫొగాట్ అందుబాటులో లేకపోవడాన్ని ఐటీఏ తీవ్రంగా పరిగణించింది. గత 12 నెలల్లో వినేష్ ఫొగాట్ ఇలా నిబంధనలు పాటించకపోవడం ఇదే మొదటిసారి. మే 4, 2026 నాటి అధికారిక సమాచారంలో ఈ విషయాన్ని రికార్డు చేసినట్లు ఏజెన్సీ స్పష్టం చేసింది.నిబంధనల ప్రకారం.. ఎంపిక చేసిన అథ్లెట్లు తాము ఎక్కడ ఉంటామో ముందే సమాచారం అందించాలి. తద్వారా డోపింగ్ నియంత్రణ అధికారులు ఎప్పుడైనా వచ్చి నమూనాలను సేకరిస్తారు. 2025 డిసెంబర్ 18న అధికారులు వినేష్ ఫొగాట్ కోసం వెళ్లగా.. ఆమె నిర్దేశించిన సమయానికి అక్కడ లేదు. ఆ సమయంలో తాను హర్యానా అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు హాజరైనట్లు వినేష్ ఫొగాట్ వివరణ ఇచ్చారు.

# ర్యాంకింగ్స్‌లో ఆధిపత్యాన్ని చాటుకున్న భారత జట్టు

ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 ఇంటర్నేషనల్ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మంగళవారం ప్రకటించిన తాజా జాబితా ప్రకారం.. టీమిండియా ప్రపంచ నంబర్-1 స్థానాన్ని పదిలపరుచుకుంది. ఈ ఏడాది మార్చిలో శ్రీలంకతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన టీ20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత్.. ఆ ఘనతతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకుంది. వరుసగా రెండోసారి ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించిన టీమిండియా.. ప్రస్తుతం 275 రేటింగ్ పాయింట్లతో నంబర్ 1గా కొనసాగుతోంది.ఈ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లు తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



# పల్లెటూరు ప్రేమకథ..'గోదారి గట్టుపైన'


మేం ఫేమస్ చిత్రంతో యూత్ ఆడియెన్స్‌కు చేరువైన సుమంత్ ప్రభాస్, సుదీర్ఘ విరామం తర్వాత నటించిన తాజా చిత్రం 'గోదారి గట్టుపైన'. ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే గోదావరి తీర ప్రాంత నేపథ్యంలో, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే సున్నితమైన భావోద్వేగాల మధ్య దర్శకుడు సుభాష్ చంద్ర ఈ చిత్రంను తెరకెక్కించారు. కోనసీమలోని ఓ మారుమూల గ్రామంలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసే శ్యామ్ బాబు (జగపతిబాబు)కు తన కూతురు మాయ (నిధి ప్రదీప్) అంటే ప్రాణం. ఆమె సంతోషమే తన ప్రపంచంగా బ్రతుకుతుంటాడు. అయితే, మాయ జీవితంలోకి ఆటో డ్రైవర్ రాజు (సుమంత్ ప్రభాస్) ప్రవేశించడంతో కథ మలుపు తిరుగుతుంది.



# సతీలీలావతితో ఏంచెప్పాలనుకున్నారో..? రొటీన్ కథతో బోరింగ్ సినిమా

దాదాపు పదిహేనేళ్ళ క్రితం 'అందాల రాక్షసి' తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఉత్తరాఖండ్ బ్యూటీ లావణ్య త్రిపాఠి ఇవాళ తెలుగువారింటి కోడలు. కథానాయకుడు వరుణ్ తేజ్ తో ఆమె వివాహం 2023లో అయ్యింది. పెళ్ళికి ముందు లావణ్య త్రిపాఠి ఉమెన్ సెంట్రిక్ మూవీ 'హ్యాపీ బర్త్ డే' చేసింది. పెళ్ళి తర్వాత మరోసారి అదే తరహాలో 'సతీ లీలావతి' సినిమాలో టైటిల్ రోల్ ప్లే చేసింది. అప్పట్లో 'హ్యాపీ బర్త్ డే' ఆమెకు చేదు అనుభవాన్ని అందించింది. మరి ఇప్పుడు 'సతీ లీలావతి' ఎలాంటి అనుభవాన్ని అందించిందో చూద్దాం. చిన్నప్పటి నుండి తల్లిదండ్రులు (పవిత్ర లోకేష్, నరేశ్) చీటికీమాటికి కీచులాడుకోవడంతో చిన్నారి లీల (లావణ్య త్రిపాఠి) మానసికంగా బాగా డిస్టర్బ్ అవుతుంది. పెరిగి పెద్దయ్యాక సైకియాట్రిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) ఆమెలో కాన్ఫిడెన్స్ లెవల్స్ పెంచుతాడు. సేతులోని గుడ్ క్వాలిటీస్ నచ్చి అతన్నే ఆమె పెళ్ళాడుతుంది. సేతు కారణంగా ఆమె మూడేళ్ళలో స్టార్ డైరెక్టర్ గా ఎదుగుతుంది. అక్కడ నుంచే ఆమె కష్టాలు మొదలవుతాయి. భార్య షూటింగ్స్ బిజీలో తనను పట్టించుకోక పోవడంతో సేతు డిప్రెషన్ కు లోనవుతాడు.





# త్రిష- విజయ్‌ల పెళ్లి అంటూ..వార్తలు చక్కర్లు

త్రిష కృష్ణన్. ప్రస్తుతం తమిళ్ ఇండస్ట్రీలోనే కాదు తెలుగు ఇండస్ట్రీలో కూడా ఈ పేరు మార్మోగిపోతోంది. ఒకప్పుడు సినిమాల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న త్రిష.. ఇప్పుడు దళపతి విజయ్ తో ప్రేమాయణం నడిపిస్తోంది అనే వార్తల వలన గుర్తింపు తెచ్చుకొంటోంది. విజయ్ ఎన్నికల్లో గెలవడానికి ప్రధాన కారణం త్రిష అనే చెప్పుకొస్తోన్నారు. త్రిష కోసం విజయ్.. తన భార్య సంగీతకు విడాకులు ఇవ్వనున్నాడు. ఈ విషయాన్ని సంగీతనే అధికారికంగా తెలిపింది. ఎలక్షన్స్ ముందు విజయ్ – త్రిష రిలేషన్ ని తప్పు అన్నవాళ్ళే గెలిచాకా ఈ జంట పెళ్ళి చేసుకోవాలని కోరుకోవడం గమనార్హం. రికార్డ్ విజయాన్ని అందుకున్న విజయ్.. త్వరలోనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నాడు. ఇక దాని తరువాత త్రిషను ఆయన రెండో పెళ్ళి చేసుకుంటున్నాడని కోలీవుడ్ మీడియాలో కథనాలు వెల్లువెత్తుతున్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 'విద్యా వారోత్సవాల' ప్రారంభం

-కళాశాల బ్రోచర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ



**అక్షరకలం దేవరకొండ**

స్థానిక మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా విద్యా వారోత్సవాలు (ఎడ్యుకేషన్ వీక్) సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి దేవరకొండ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఎడ్యుకేషనల్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల ప్రత్యేక బ్రోచర్‌ను ఆమె ఆవిష్కరించారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ.. ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు ఏడు రోజుల పాటు విద్యా వారోత్సవాలను ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తామని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక 'డే వైస్ యాక్షన్ ప్లాన్' సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి బోధన, బోధనేతర సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె.పృథు, వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన నిఘా

## ఎస్పీ శరత్ చంద్ర పవార్

## కోర్లపాడ్ టోల్ ప్లాజా చెక్‌పోస్ట్‌ను తనిఖీ

**అక్షరకలం నల్గొండ**

రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని జిల్లాలో పశువుల అక్రమ రవాణా జరగకుండా జిల్లా పోలీసు శాఖ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, తెలిపారు. ఇందులో భాగంగా కోర్లపాడ్ టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను సోమవారం ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా కంటైనర్ లారీలు, లోడ్ వాహనాలు, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, పశువుల రవాణాకు అవసరమైన అనుమతులు, డ్రైవర్ల వివరాలను పూర్తిగా పరిశీలించాలని సూచించారు.అక్రమంగా పశువులను తరలించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. రవాణా సమయంలో పశువుల పట్ల క్రూరత్వం ప్రదర్శించినా, నిబంధనలకు విరుద్ధంగా



తరలించినా సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

**అనుమతి పత్రాలు తప్పనిసరి...**

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పశువులను రవాణా చేసే వ్యక్తులు తప్పనిసరిగా సంబంధిత అనుమతి పత్రాలు, కొనుగోలు రసీదులు, వెటర్నరీ ధృవపత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. వాహనాలలో సామర్థ్యానికి మించి పశువులను ఎక్కించరాదని, పశువులకు గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.రవాణా సమయంలో పశువులకు తాగునీరు, ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, జంతు సంరక్షణ చట్టాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అక్రమ రవాణా లేదా అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని వాహనాలను అడ్డుకోవడం, గొడవలకు దిగడం వంటి చర్యలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించినా వెంటనే డయల్-100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.సోషల్ మీడియాలో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా,మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు లేదా సందేశాలు పంపించే వారిపై ఐటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. టోల్ ప్లాజాలు, ప్రధాన రహదారులు, అంతర్‌జిల్లా సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా బృందాలు పనిచేస్తాయని తెలిపారు.ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పి వెంట నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, నకేరేకల్ సీఐ హరిబాబు, కేతపల్లి ఎస్.ఐ సతీష్, శాలిగౌరారం ఎస్ఐ సైదులు, సిబ్బంది ఉన్నారు.

# చెర్వుగట్టు ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

---హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**అక్షరకలం నకిరేకల్ నియోజకవర్**

నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో కొలువై ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. వేముల వీరేశం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ నూతన చైర్మన్‌గా ఎన్నికైన వారాల రమేష్ మరియు ఇతర డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో వారితో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ఆలయ ?కమిటీ సభ్యులను అభినందిస్తూ ఎమ్మెల్యే వీరేశం పలు సూచనలు చేశారు. చెర్వుగట్టు క్షేత్రం ఎంతో పురాతనమైనది అని, మహిమాన్వితమైనది అని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతులు కల్పించాలి అని సూచించారు. నూతన కమిటీ సభ్యులు విభేదాలకు తావులేకుండా సమిష్టిగా కృషి చేసి ఆలయ ఖ్యాతిని మరింత పెంచాలి అని కోరారు. ఆలయ అభివృద్ధి పనులకు తన వంతుగా పూర్తిస్థాయి సహకారం, నిధుల మంజూరులో చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య, నార్కట్‌పల్లి, చెర్వుగట్టు, ఎల్లారెడ్డి గూడం సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, దేవాదాయ శాఖ అధికారులు, పూర్వ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ప్రతి చుక్కనూ ఒడిసి పడదాం.. ఇంకుడు గుంతలు నిర్మించుకుందాం

నల్గొండ జిల్లాలో నీటి సంరక్షణ ప్రచార రథాన్ని ప్రారంభించిన కలెక్టర్, మేయర్

మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత తప్పనిసరి

మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి

జల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపు



ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి వర్షపు నీటి చుక్కను సంరక్షించుకోవాలని అన్నారు. జల్ సంచయ్ జన బాగిదారి" కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని సోమవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జల సంరక్షణపై ప్రజలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజలలో ఈ విషయమై అవగాహన కల్పించేందుకు గాను ఏర్పాటు చేసిన ప్రచార వాహనం జిల్లాలోని అన్ని గ్రామాలను సందర్శిస్తుందని, తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారుల ద్వారా నీటి సంరక్షణ, నీటి పొదుపు ,ఉన్న నీటి వనరులను ఎలా వినియోగించుకోవాలో వాటికి సంబంధించిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు,నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా కమ్యూనిటీ సోక్ పిట్లు, వ్యక్తిగత సోక్ పిట్లు, నీటిని వృద్ధిపరిచేందుకు తోడ్పడే ఫామ్ పాండ్స్ ,నీటి సంరక్షణ కట్టడాలపై ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. జిల్లాలోని ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి వనరులను సంరక్షించుకోవాలని, నీటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని, నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలని కోరారు. నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షపు నీటిని సంరక్షించుకోవడం చాలా ముఖ్యమని, నీటిని పొదుపుగా వాడుకుంటే వచ్చే తరాల వారికి నీటి కొరత లేకుండా చూడవచ్చని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని, భావితరాలను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇల్లు నిర్మించుకునే వారికి తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకునేలా చూస్తామని, నీటి సంరక్షణ చర్యలపై కార్పొరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు,స్థానిక కార్పొరేటర్ వున్న జ్ఞానేశ్వరి,కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, డిఆర్డిఏ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం --- పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల

**యాదగిరిగుట్ట అక్షరకలం**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నాల్గవ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన దుబాకి స్వప్న కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆప్యాయంగా అభినందించి, పట్టు బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ ని విద్యార్థులు వినియోగించుకోవాలి -ఎంఈఓ సైదా నాయక్

**అక్షరకలం చిట్యాల**



౹ా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 రోజులపాటు వివిధ విభాగాలలో విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చిట్యాల ఎంఈఓ సైదా నాయక్ తెలిపారు. మే 11 సోమవారం వేసవి శిబిరాన్ని చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత తో కలిసి ఆయన వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మే 25 వరకు 15 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుస్తకాల లో ఉన్న పాఠాలతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఈ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు యోగా, వ్యాయామం ,క్రీడలు , కంప్యూటర్ శిక్షణ, మెడిటేషన్ వాటిని నేర్పిస్తారని పేర్కొన్నారు. ఇటువంటి విద్యలు నేర్చుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడి స్వీయ క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అలవడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీల, ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, కోణం శ్రీనివాస్, జి.ఇందిర,ఎన్.సైదులు,జి.శైలజ,జె. మంజుల,సిహెచ్. శంకర్,ఎన్.సరళ, డి.కుసుమ,కంప్యూటర్ శిక్షకులు బి.నవీన్,యోగా శిక్షకులు శేఖర్ పాల్గొన్నారు.

# బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి: మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**అక్షరకలం దేవరకొండ**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు నమోదై మూడు రోజులైనా అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. సోమవారం దేవరకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పోలీసు వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకుని కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యం కేసులో నిష్పక్షపాత విచారణ జరగాలంటే బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని, లేనిపక్షంలో కేంద్రం ఆయన్ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.



బాధితురాలి తల్లిదండ్రులను బండి సంజయ్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరును కూడా చేర్చాలని కోరారు. "ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ" అన్నట్లుగా కాంగ్రెస్, బిజెపిలు చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నాయని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# బండి భగీరథను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయాలి;

### మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి, మే 10(అక్షర కలం):**

హైదరాబాద్ లో మైనర్ బాలిక ను నమ్మించి మోసం చేసి లైంగిక వేధింపులకు గురి చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలి. వేధింపులకు గురి అయినటువంటి యువతి కి ప్రభుత్వం అన్ని విధాల న్యాయం చేయాలని మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉన్న చాటు మాటు రాజకీయ సంబంధంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కేసును నిరుగార్చాలని చూస్తున్నారని అన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని. నేరస్తున్ని చట్ట పరిధిలో శిక్షించాలని డిమాండు చేస్తున్నాం.. మైనర్ బాలిక కు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు సోమేష్. రమేష్. నాగమల్లు. వెంకటేష్ లతీబ్. గోపగాని వెంకన్న. చింతకుంట్ల సురేష్. కొల్లూరి మహేందర్. ఆకారపు భాస్కర్ పాల్గొన్నారు..

# 50 లక్షల విరాళంతో బీరప్ప గుడి కట్టించిన భక్తుడు పుర్ర మానెమ్మ గోపాల్



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

50 లక్షల విరాళంతో గుడి కట్టించాడు ఓ భక్తుడు ఆయన ఎవరో కాదు ఫసల్వాది గ్రామ నివాసి అయిన పుర్ర మానెమ్మ గోపాల్. బీరప్పను తమ పూర్వీకుల కుల దైవంగా కొలిచి గుడి కట్టించాలని సంకల్పంతో అనుకున్నదే తడువుగా వడివడిగా పనులు చేస్తూ సుమారు 50 లక్షలు రూపాయలతో అచంచల భక్తి విశ్వాసాలతో ఉక్కు సంకల్పంతో పుర్ర మానెమ్మ గోపాల్ ఫసల్వాది గ్రామంలో భూ దాతలు మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో బీరప్ప గుడి నిర్మాణానికి నాంది పలికారు. వారికి చేదోడు వాదోడుగా తనయుడు పుర్ర రాజు ముందుకు కదిలి నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఈరోజు గుడిలో మొదటి జాతర మహోత్సవం జరుపుకునే స్థాయికి ఆయన తీసుకొచ్చారు. ఇంత చేసిన ఎంతో వినయంగా ఇదంతా దేవుని మహిమే అంటారు ఆయన సోమవారం మొదటి జాతర మహోత్సవం జరుపుకుంటున్న వేల ఆయన అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసి మానవసేవయే మాధవసేవ అన్న రీతిలో తన సంకల్పాన్ని నెరవేర్చారు.. ఈ జాతర మహోత్సవంలో పాల్గొన్న కళాకారులకు కురుమ సంఘం సభ్యులకు గ్రామ ప్రజలకు భక్తులకు ధన్యవాదములు తెలిపారు..

# విద్యా వారోత్సవాల కరపత్రం విడుదల

**అక్షరకలం నల్గొండ**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, విద్యా వారోత్సవాల కార్యక్రమాల కరపత్రం విడుదల వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ మేయర్ బుర్రి చైతన్య రెడ్డి, ప్రత్యేక అతిథిగా 47 వ వార్డు కార్పొరేటర్ అబ్బ గోని కవిత విచ్చేసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శ్రీనివాసరాజు మాట్లాడుతూ, ఈ విద్యా వారోత్సవాల కార్యక్రమ రూపకల్పన చేయడం జరిగిందని, ఈ మొదటి రోజున కరపత్రాన్ని విడుదల అలాగే వివిధ కంపెనీలకు చెందిన వారితో మెమోరండం ఆఫ్ అండర్స్టాండింగ్ చేసుకోవటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్గొండ మేయర్ బుర్రి చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా వారోత్సవాలు కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల ఉపాధి , వ్యక్తిత్వ వికాసం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదివే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇది ఒక గొప్ప ప్రోత్సాహకం అని తెలిపారు. విశిష్ట అతిథి అబ్బగోని కవిత మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, జిల్లాలోని మహిళల విద్య కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి ఈ కళాశాలలోనే విద్యను అభ్యసించాలని, అన్ని సౌకర్యాలు ఉన్నటువంటి ఈ కళాశాలలో ఎంచుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థినులను కోరారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ టి శ్రీనివాసులు




మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ విద్యా వారోత్సవాలను తేదీల వారిగా ఘనంగా జరుపుకోవాలని కళాశాల అధ్యాపకులను కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మంజుల, అధ్యాపకులు డాక్టర్ పుష్పలత, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ వసంత, డాక్టర్ ఎస్ రాజారామ్, రామ్ రెడ్డి, డాక్టర్ వెంకటకృష్ణ, డాక్టర్ నరేష్, మల్లికార్జున్, రాజు, శైలజ, సమత, మిస్కిన్, సరిత, మరియు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# అన్నదాత ఆక్రందన..

# సిపిఎం గర్జన

### ధాన్యం కొనరా.. రైతులను ముంచుతారా.?

### 15 రోజులే డెడ్ లైన్..

### లేదంటే జిల్లా బంద్

### వరి కొనుగోళ్లపై తుమ్మల వీరారెడ్డి వార్నింగ్

### కలెక్టరేట్ ముందు కదం తొక్కిన కామ్రేడ్లు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలలో ప్రాతిపదికన కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి జిల్లా మంత్రులు రబీ సీజన్ ధాన్య సేకరణ పై ఇంతవరకు సమీక్ష జరుపకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా జిల్లా అధికారులతో మంత్రి సమీక్షించి 15 రోజుల్లో మొత్తం ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతాంగాన్ని సమీకరించి ఎక్కడికక్కడ నిర్బంధిస్తామని హెచ్చరించారు. జిల్లాలో 459 కొనుగోలు కేంద్రాలలో సుమారు 6 లక్షల 50 వేలకు పైగా మెట్రిక్ టన్నుల దాన్యమును కొనుగోలు చేయాలని నిర్ణయించారు. కానీ ఇప్పటి వరకు సగం కూడా కొనుగోలు చేయలేదని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యము తీసుకవచ్చిన రైతులు రోజుల తరబడి వెయిట్ చేస్తున్నారని వచ్చిన దాన్యమును వెంటవెంటనే కొనుగోలు చేయకపోవడంతో ఆకాల వర్షాలు కురవడంతో ధాన్యం తడుస్తుందన్నారు. కేంద్రాలలో అవసరమైన





టార్పాన్లుకూడా అందుబాటులో పెట్టకుండా రైతులకు మంచినీరు వసతి కూడా కల్పించడం లేదన్నారు. ప్రతి రోజు రైతులు కొనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పార్టీ ప్రతినిధిబృందాలు సర్వే చేసిన కొనుగోలు కేంద్రాలలో తాలు, తేమ పేరుతో తరుగు కలిపి 40 కిలోల బస్తాకు అదనంగా 2నుండి 10కిలోలు తూకం వేస్తున్నారని, అన్ని కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన దాన్యమును వెంటవెంటనే లారీలను పంపి ఎత్తించడం లేదని తెలిపారు. లారీలు మిల్లుల వద్ద రోజుల తరబడి దిగుమతి చేయకపోవడంతో లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపడం లేదన్నారు. మిల్లుల వద్ద వెయిటింగ్ ఉన్నందుకు రైతుల నుండి చార్జీలు వసూలు చేస్తున్నారని, కొన్ని కేంద్రాలలో గన్నీ బ్యాగులు కొరత ఉన్నదన్నారు. ట్రక్కు షీట్లు ఇచ్చే దగ్గర కూడా రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ కొన్ని కేంద్రాలలో రైతుల వద్ద డబ్బులు కూడా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. తాలు, తరుగు పేరుతో బస్తా దాన్యమునకు అదనపు తూకంను వేయరాదన్నారు. తూకం వేసిన వెంటనే రైతులకు ట్రక్కు షీట్ ఇవ్వాలి. ట్రక్కు షీట్ ఇచ్చి 2, 3 రోజులలో రైతులకు డబ్బు జమ చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు అదనపు లారీలను పంపి వేగంగా కొనుగోలు చేసి మిల్లుల వద్ద కూడా వెంటవెంటనే దిగుమతి చేయాలన్నారు. మిల్లుల వద్ద దిగుమతి చేయని పక్షంలో ప్రత్యేకంగా ప్రయివేట్ గోదాముల్లను లీజుకు తీసుకొని దిగుమతి చేయాలని తెలిపారు. మిల్లుల వద్ద కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన దాన్యమును 'దిగుమతి చేయకుండా మిల్లర్లు కొనుగోలు చేసిన దాన్యమును దిగుమతి చేసుకుంటున్నారని అన్నారు. ఆకాల వర్షాలతో కొనుగోలు కేంద్రంలో తడిసిన దాన్యమును కూడా కటింగ్ లేకుండా తూకం వేసి,జిల్లా అధికారులు రెగ్యులర్గా పర్యవేక్షణ చేసి యుద్ధప్రాతిపదికన కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అన్ని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారీ ఐలయ్య, పాలడుగు నాగార్జున, డబ్బికార్ మల్లేష్, బండా శ్రీశైలం, కందాల ప్రమీల, సయ్యద్ హాషం, వి. వెంకటేశ్వర్లు, పి. నర్సిరెడ్డి, గంజి మురళి, మల్లం మహేష్, దండెంపల్లి సత్తయ్య, కంబాలపల్లి ఆనంద్, బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకన్న, పెంజర్ల సైదులు, పి. వరలక్ష్మి, అవిశెట్టి శంకర్, జిట్ట నగేష్, సరోజ, కొండ అనురాధ, ఉడుగుండ్ల రాములు, కొండేటి శ్రీనివాస్, రొండి శ్రీనివాస్, నన్నూరి వెంకటరమణారెడ్డి, డి. రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, చేగోని సీతారాములు, గౌతంరెడ్డి, మన్నెం బిక్షం పాల్గొన్నారు.

# వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### కలెక్టర్ చంద్రశేఖర్

### నెలాఖరులోగా 90 శాతం ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కావాలని ఆదేశం

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించాలని కలెక్టర్ వెల్లడి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియను ఈ నెలాఖరుకు 90శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ఇదే విషయమై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి






సుదర్శన్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా వెనుకబడిపోయిన మండలాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. నెలాఖరులోపు మ్యాపింగ్ వేగవంతం చేసి 90శాతం పూర్తి చేయాలన్నారు. ఇందుకు రెసిడెన్షియల్ సొసైటీ అసోసియేషన్లు, గేటెడ్ కమ్యూనిటీలు, ఉద్యోగులకు అందరితో బిఎల్వోలు మ్యాపింగ్ చేయించేలా చూడాలన్నారు. చిరునామా మారిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, మరణించిన వారి ఓటర్ల వివరాల తొలగింపు వాటిని జాగ్రత్తగా పరిశీలించాలని చెప్పారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించాలని ఓటర్లు,ఇండ్ల గుర్తింపులో బిఎల్ఎ ల సహకారం తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి ఈనెల ఆఖరిలోపు 90 శాతం పూర్తి చేసేలా తీసుకోవాల్సిన చర్యలపై సూచించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# దేవరకొండ తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి బదిలీ

### సచివాలయానికి వెళ్తున్న ఎం.ఆర్.ఓ

**అక్షరకలం దేవరకొండ**

దేవరకొండ మండల తహసీల్దార్గా విధులు నిర్వహిస్తున్న ఎం.ఆర్.ఓ మధుసూదన్ రెడ్డి బదిలీ అయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయనను రాష్ట్ర సచివాలయానికి (సెక్రటేరియట్) బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దేవరకొండలో తన పదవీ కాలంలో మండల పరిపాలనలో తనదైన ముద్ర వేసిన ఆయన, ఇప్పుడు సచివాలయం వంటి కీలక విభాగంలో బాధ్యతలు చేపట్టనున్నారు. మండలంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కృషిని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. కొత్తగా దేవరకొండకు రాబోయే తహసీల్దార్ ఎవరనే దానిపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న. సర్పంచ్ పూనెం.కృష్ణ,

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలం శాంతినగర్ కాలనీలోని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ,మాట్లాడుతూ ఆదినారాయణ, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని, గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి. ఆదినారాయణ దంపతులకు ఇల్లు నిర్మించుకున్న సందర్భంగా నూతన వస్త్రాలను సమర్పించి,ఆశీర్వదించినభద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం. కృష్ణ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం. రమాకాంత్, నర్రా. రాము, భీమవరపు. వెంకటరెడ్డి,దరపునేని. రాంబాబు,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ ఎడారి. ప్రదీప్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి. విజయ్,యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ఆకుల. వెంకట్,యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మాచినేని. భాను,శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచవద్దు.

మండల స్థాయి ప్రజావాణిలోనే దరఖాస్తులు పరిష్కరించాలి.

ప్రజావాణికి 69 దరఖాస్తులు.

సెన్సస్ ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలి.

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై పర్యవేక్షణ చేయాలి.

పీఎండీడీకేవై అమలుకు నిబద్ధతతో పనిచేయాలి.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచరాదని, మండల స్థాయిలోనే సంబంధిత అధికారులు ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధు మోహన్, నర్సింగరావుతో కలిసి ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఎండార్స్మెంట్, తదితర అంశాలపై ప్రజలు ఎక్కువగా ఫిర్యాదులు చేస్తున్నారని, సంబంధిత రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ప్రజలు కలెక్టరేట్ వద్దకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ వారం ప్రజావాణి కి మొత్తం 69 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ సెన్సస్ ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని, సంబంధిత చార్జి అధికారులు బ్లాక్ లవారీగా పర్యవేక్షణ చేయాలన్నారు. పీఎండీడీకేవై అమలుకు నిబద్ధతతో పనిచేయాలనీ, ఈనెల 12న సంబంధిత ఉన్నతాధికారులు పథకం అమలుపై చర్చించడానికి, క్షేత్రస్థాయిలో పర్యటించడానికి గద్వాలకు వస్తున్నందున లైన్ డిపార్ట్మెంట్ అధికారులు అవసరమైన సమాచారంతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని, రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# బండి భగీరథను ఎందుకు అరెస్ట్ చేయరు

## నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి విమర్శ

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

**నాగర్ కర్నూల్,**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి బండి సంజయ్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలని బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. డీజీపీ స్థాయి మహిళా అధికారి సమక్షంలో మెజిస్ట్రేట్ ఎదుట బాధిత అమ్మాయి, ఆమె తల్లి స్టేట్‌మెంట్ ను రికార్డు చేయాలని, బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. బండి భగీరథపై కఠినమైన చర్యలు తీసుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటని ఆరోపించారు. బాధిత కుటుంబ సభ్యులను వేధించడం దుర్మార్గమని పేర్కొన్నారు. బాధితురాలికి సరైన న్యాయం చేయడమే కాకుండా.. వారి కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌ను కాపాడాలని చూస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలం సృష్టిస్తున్న కేసుపై కాంగ్రెస్ నాయకులు, మహిళా మంత్రులు ఎందుకు మాట్లాడడంలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. వెంటనే అతడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాష్ట్ర హోమ్ శాఖను దగ్గర పెట్టుకున్న రేవంత్ రెడ్డి కుమ్మక్కై కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. మైనర్ బాలికకు న్యాయం చేయకుండా, బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. జరిగిన ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ పదవికి రాజీనామా చేయాలని, రేవంత్ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

# బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్

**హైదరాబాద్,**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌ను అరెస్టు చేయకుండా పోలీసులు తాత్సారం చేస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మండిపడ్డారు. మైనర్ బాలిక అని తెలిసి కూడా బండి సంజయ్ కుమారుడు అత్యాచారానికి ఒడిగట్టాడని తెలిపారు. బీజేపీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడైన భగీరథ్‌ను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని.. బాధితురాలికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. హైదరాబాద్ చిలుకానగర్‌లో బండారి లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్, రేవంత్ రెడ్డి కుమ్మక్కై డ్రామాలు ఆడుతున్నారని అన్నారు.

# చిన్న పత్రికల సంక్షేమానికి అండగా ఉంటాం

- అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం
- సీఏ సర్టిఫికెట్ సమస్య పరిష్కారానికి కృషి: విరాహత్ అలీ





**అక్షర కలం హైదరాబాద్ -**

చిన్న, మధ్య తరహా పత్రికలు, మ్యాగజైన్స్ ఎడిటర్ల సంక్షేమం కోసం తమ యూనియన్ తల్లిలా అండగా ఉంటుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ పేర్కొన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీలకు చిన్న, మధ్య తరహా పత్రికల నుంచి సభ్యులుగా నియమితులైన వారిని తెలంగాణ స్మాల్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు యూసుఫ్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విరాహత్ అలీ మాట్లాడుతూ.. చిన్న పత్రికల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. అక్రిడిటేషన్ల జారీలో ఇబ్బందిగా మారిన సీఏ సర్టిఫికెట్ నిబంధనపై సమాచార శాఖ కమిషనర్‌తో చర్చించామని, త్వరలోనే ఈ సమస్య తొలిగిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్, ప్రతినెలా జారీ చేసే ప్రకటనల విషయంలో సమాచార శాఖ మంత్రి, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేద్దామని విరాహత్ అలీ అన్నారు. కమిటీ సభ్యులుగా ఎంపికైన వారు క్షేత్రస్థాయిలో పోరాడి అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు వచ్చేలా చూడాలని సూచించారు. పత్రికల ప్రకటనల పెండింగ్ బిల్లులు త్వరగా విడుదలయ్యేలా ప్రయత్నిస్తున్నామని, ఐకమత్యంతోనే హక్కులను సాధించుకోగలమని పిలుపునిచ్చారు. అనంతరం అక్రిడిటేషన్ కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 'ఉదయం' దినపత్రిక ఎడిటర్ అగస్టిన్ తిరిగి యూనియన్‌లో చేరగా, ఆయనను విరాహత్ అలీ సాదరంగా ఆహ్వానించి సభ్యత్వాన్ని ఇచ్చారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అశోక్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల సమన్వయకర్త బాలరాజు నేతృత్వంలో జరిగిన ఈ సన్మాన సభలో టియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్, మధు గౌడ్, హెచ్‌యూజే అధ్యక్షుడు శంకర్, చిన్న పత్రికల సంఘం కోశాధికారి ఆజంఖాన్, రాజిరెడ్డి, దయానంద్, అల్వాల్ హన్మంతు, ఎస్ ఎస్ కె హుస్సేన్, మాతంగి దాస్, దైవాదీనం, బాలకృష్ణ,గోళ్ల రమేష్,ఆమన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు.

## ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యా వారోత్సవాల ప్రారంభం.

## అదనపు తరగతి గదులను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే.

**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తోందని, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా సోమవారం నుంచి విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గద్వాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ముఖ్య అతిథులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే క్యారమ్స్, చెస్, నృత్యం, హ్యాండ్ రైటింగ్, చిత్రలేఖనం, తదితర అంశాల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడమే ధ్యేయంగా విద్యా వారోత్సవాల్లో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడమే కాక జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించడమే ధ్యేయంగా ముందుకెళుతున్నట్లు చెప్పారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా ఆయా పాఠశాలల్లో, కళాశాలలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడమే కాక పూర్తయిన నిర్మాణాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో పాటు తెలంగాణ మోడల్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్పర్సన్ తుమ్మల జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, పిఎసిఎస్ చైర్మన్ సుభాన్, స్థానిక కౌన్సిలర్ బంగి ప్రియాంక, డీఈవో విజయలక్ష్మి, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, పాఠశాల జిహెచ్ఎం రేణుకా దేవి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ కె ఎస్ జాతీయ రైతు కళా ప్రదర్శనతో ఎరుపెక్కిన బొగ్గుట్ట.

**అక్షర కలం / ఇల్లందు**

ఫారెస్ట్ గ్రౌండ్ నుండి గోవింద్ సెంటర్ కొత్త బస్టాండ్ జగదాంబ సెంటర్ మీదుగా సింగరేణి హై స్కూల్ గ్రౌండ్కు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆహ్వాన సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి ప్రసాద్ అధ్యక్షతన మహాసభ ప్రారంభమైంది. ఈ మహా సభలో రైతు సంఘం జాతీయ కన్వీనర్ కెచ్చలరంగారెడ్డి, ఏఐ యుకె ఎ ఎస్ స్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్సింగ్ ఠాగూర్, సీపీఐ ఎం ఎల్ ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,జాతీయ నాయకులు తిరుమల్ త్రివేది, రమ్యతిన్,చిమన్, ఒరిస్సా నుండి ఎక్ నిరంజన్, దేవురామ్, అస్సామ్ నుండి కృష్ణ గోగియ్ , పంజాబ్ నుండి అవుతార్ సింగ్, మెహర్ని, వివేక్ నిరంజన్, సివ చరణ్, దువాండ్, కర్ణాటక నుండి పూజారి, నిర్వానప్ప, ఏపీ నుండి ఎస్.కె గౌస్, రామన్న,ముద్ద బిక్షం, మహిళా సంఘం రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ అక్క, ఎం. కృష్ణ, నాయిని రాజు, బుర్రవెంకన్న మళ్ళీదు, పూనమ్ రామన్న మహబూబాబాద్ నుండి కటనేని, చిల్లా సువన్న, ఈసం శంకరన్న లు పాల్గొని మాట్లాడారు. బిజెపి నరేంద్ర మోడీ పాలన లో దేశం మొత్తం మీద రైతులు అనేక పడుతున్నారని తెలిపారు.ఢిల్లీలో రైతుల చారిత్ర పోరాటం తో మూడు నల్ల చట్టాలు వెనుకకు తీసుకున్నట్లే చేస్తు మల్ల అవే చట్టాలు తీసుక వస్తున్నాడ ని రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. ఆదాని అంబానీలకు అడుగులకు మడుగులోత్తుతు రైతు వ్యతిరేకి గ నరేంద్ర మోడీ పాలన సాగుతున్నదన్నారు.కార్మిక చట్టాలరద్దు,రైతు భూసంబంధాలు,రైతు వ్యవసాయ కష్టాలు గిట్టుబాటు ధరలు, తదితర విషయాలను చర్చించు కొని రైతు సమైక్య పోరాటాలను చేస్తామన్నారు.



# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 11:**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్టంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలను ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయాలని, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి స్వయం సహాయక సంఘాల సభ్యుల సహకారం తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, మ్యాపింగ్ ప్రక్రియపై వారి అనుమానాలను నివృత్తం చేయాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న ఫారం-6, 7, 8 లను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, పాల్గొన్నారు.

# వరిగుంతం గ్రామంలో గ్రామసభకు సర్పంచ్ గైర్హాజరు....

### సర్పంచ్ వైఖరి పై వార్డు సభ్యులు ,గ్రామస్తుల ఆగ్రహం...


**మెదక్ /కొల్చారం, మే 11(అక్షర కలం):-**



గ్రామ సర్పంచ్ ఒంటెద్దు పోకడలపై గ్రామస్థులు, వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన సోమవారం కొల్చారం మండలం వరిగుంతం లో జరిగింది. సోమవారం ఉదయం గ్రామసభ నిర్వహించనున్నట్లు సాటింపు వేయడం తో గ్రామస్తులు వార్డు సభ్యులు ఉపసర్పంచ్ వీరేశం తదితరులు హనుమాన్ మందిరం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. అయినప్పటికీ సర్పంచ్ గ్రామంలోనే ఉండి గ్రామ సభకు రాలేదు. సర్పంచ్ గ్రామపంచాయతీ పనులు తన ఇష్టం ఉన్న పద్ధతిలో చేస్తున్నట్లు వార్డు సభ్యులు



గ్రామసభలు ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించడం పై సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు, వార్డు సభ్యులు ఆరోపించారు. వెంటనే సర్పంచ్ తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని గ్రామాభివృద్ధి విషయంలో పంచాయతీ నిధుల ఖర్చుల విషయంలో వార్డు సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్తులు వార్డు సభ్యులు డిమాండ్ చేశారు.



**- డిపిఓ కు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత....**

గ్రామ పంచాయతీ నిధుల అవకతవకలకు పాల్పడిన గ్రామ సర్పంచ్ పై చర్య తీసుకోవాలని డిపిఓ కు మరియు జిల్లా కలెక్టర్ కు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీదేవి,ఉప సర్పంచ్ బాంచ వీరేశం, వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ లు అక్క గారి శ్రీధర్ గౌడ్, నీరుడి లక్ష్మయ్య, లంబాడి చందర్, సహకార సంఘం అధ్యక్షులు చిన్నారపు ప్రభాకర్ ,మాజీ అధ్యక్షులు గుడాల నరసింహులు, మాజీ ఎంపీటీసీ తుడుము రామకృష్ణ, ఎండి సాజిత్ ఖాన్, గ్రామ పెద్దలు ఆకుల పెంటయ్య, జోగిపేట విట్టల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 11:**





ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, రామారావుపేట లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. గతం కంటే కొనుగోలు ప్రక్రియ వేగంగా జరుగుతుందని, లారీలు, హమాలీ సమస్యపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే జిల్లాలో గుర్తించిన గోదాములకు తరలించి నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 12 రైస్ మిల్లుల ద్వారా ధాన్యం ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. రామారావుపేట గ్రామంలోని చెరువు మత్తడి పరిశీలించిన అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇండ్ల గణన ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ ల ప్రకారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం మార్గదర్శకాలను పాటిస్తూ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని, సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జనగణన ఆధారంగా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని సందర్శించారు. వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని, వేసవి సెలవులలో విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా వేసవి శిబిరంలో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, భోజనశాల వంటి సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేస్తూ, సకాలంలో విద్యార్థులకు ఆహార అందించి వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. వేసవి శిక్షణ శిబిరాలలో అనుత్తీర్ణులైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడ రంగంలో రాణించాలని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం, సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి.....

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి....**

**- రాబోయే 15 రోజుల్లో 90% మ్యాపింగ్ పూర్తి చేయాలి....**

**- నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి....**

**- ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి.....**

**- వీవీఐపీ ,వీఐపీ, ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి.....**

**మెదక్/ కొల్చారం మే 11(అక్షర కలం):-**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను 2002 ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారావుపేట వంటి నియోజకవర్గాలు ఇప్పటికే 80 శాతానికి పైగా మ్యాపింగ్ పూర్తి చేశాయని తెలిపారు. ఒడిశా రాష్ట్రం ఇప్పటికే 90 శాతం, కర్ణాటక 81 శాతం, మహారాష్ట్ర 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేశాయని, తెలంగాణ ఇంకా వెనుకబడి ఉందని పేర్కొన్నారు.జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, ఏ నిజమైన ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే సంచలన వార్తలు రాకుండా చూడాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలుతీసుకుంటున్నామని చెప్పారు.అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి నియమిస్తున్నామని, రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి అర్హ ఓటరు పేరు సక్రమంగా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డిఓ రమాదేవి, తాహసిల్దారులు ,ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి::

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ తెరిచి ఉండటం ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగకముందే వాటిని పరిశీలించి వెంటనే మూసివేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి రోడ్ల డివైడర్లపై ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, పాత ఫ్లెక్సీలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.సింగూర్ డ్యాం వద్ద బారికేడ్లు, హెచ్చరిక సైన్ బోర్డులు లేవని తన దృష్టికి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదాలు నివారించేందుకు వెంటనే బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను 30 రోజులలోపు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన




ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 108 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 23, సంగారెడ్డి డివిజన్‌కు 27, ఆందోల్ డివిజన్‌కు 03, నారాయణఖేడ్ డివిజన్‌కు 27, జహీరాబాద్ డివిజన్‌కు 29 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పెల్లి డివిజన్ ప్రజావాణి కార్యక్రమం ఆకస్మికం తనిఖీ చేసిన - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**మెట్‌పల్లి మే 11 (అక్షర కలం)**

ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ప్రజల నుండి అందుతున్న వినతులు, ఫిర్యాదుల స్వీకరణ విధానాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉదేశ్యం తో గత వారం నుండి డివిజన స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమాలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సానుభూతితో విని, శాఖల వారీగా సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం చేకూరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



**మంగపేట, మే 10 ( అక్షర కలం ) :**

ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం నుండి ములుగు జిల్లా మంగపేట పోలీస్ స్టేషన్ ఆవరణలోని గ్రౌండ్ లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మంగపేట యస్ఐ టీవీఆర్ సూరి ఆదివారం తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్ ను మండల యువత సద్వినియోగం చేసుకోవాలని, వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనే వారు సోమవారం ఉదయం వరకు వారి టీం పేర్లను మంగపేట పోలీస్ స్టేషన్ లో నమోదు చేసుకోవచ్చని మంగపేట యస్ఐ టీవీఆర్ సూరి తెలిపారు.

# ‘టీజీ పాలిసెట్-2026’ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు: పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



మే 13వ తేదిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ‘టీజీ పాలిసెట్-2026’ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 3:30 గంటల వరకు సెక్షన్ 163 దీబీూా యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కలెక్టర్.......



**మెదక్ /కొల్చారం మే 11( అక్షర కలం):-**

రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని కొనుగోలుకు సంబంధించిన అన్ని సౌకర్యాలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు, అన్లోడింగ్ లో సమస్యలు తలెత్తకుండా మిల్లర్లు సమన్వయంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కొల్చారం మండల కేంద్రంలోని ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలు, గన్ని బ్యాగ్ లు సరిపడా పంపిస్తున్నారా లేదా?కేంద్రాలకు కేటాయించిన లారీలు వస్తున్నాయా? లేదా? అలాగే నమోదు అయిన ఓపీఎంఎస్ వివరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కొల్చారం మండల కేంద్రంలో ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు 13 లారీల ధాన్యం ఈ సెంటర్ నుండి సత్య సాయి రైస్ మిల్లుకు తరలించడం జరిగిందని ఈ సెంటర్లో హమాలీల కొరత లేదని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సివిల్ సప్లై అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచూ సందర్శిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి, సొసైటీ చైర్మన్ మనోహర్, సీఈవో కృష్ణ, కొల్చారం మండలం సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఫ్యాక్స్ చైర్మన్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 11:**

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, రుసుములు, చెల్లింపులపై రాయితీ, దరఖాస్తుల పరిష్కారం కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం జూలై 31వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్ రుసుములు, చార్జీల చెల్లింపుపై 25 శాతం రాయికి అవకాశం కల్పించిందని, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంపై ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కార్యాలయ పని వేళలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, దరఖాస్తుదారులు 08736-250501 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.



# చట్టం ముందు అందరూ సమానమే: సీఎం రేవంత్ రెడ్డి!

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడికి బిగుస్తున్న ఉచ్చు!

**అక్షర కలం/ ప్రత్యేక ప్రతినిధి:**

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది, ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తీవ్రంగా స్పందిం చారు. ఫోక్సోకేసు పై సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, పోలీస్ అధికారులను ఆదేశించారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేంద్రమంత్రి కుమారుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 8వ తేదీనే బాధితురాలి తల్లి నుంచి ఫిర్యాదు అందినప్పటికీ, ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్‌ను ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ కేసులో తాత్సారం చేయడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చట్టం ముందు అందరూ సమానమే నని, ఇలాంటి సున్ని తమైన కేసుల్లో నిర్ల క్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ముఖ్య మంత్రి ప్రశ్నలకు స్పందించిన డీజీపీ, గత కొన్ని రోజులుగా ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లలో పోలీసు యంత్రాంగం నిమగ్నమై ఉందని వివరించారు. భద్రతా కారణాల దృష్ట్యా సిబ్బంది అందరూ ఆ విధుల్లో బిజీగా ఉండటం వల్లే ప్రాథమిక విచారణలో కొంత జాప్యం జరిగిందని తెలిపారు. అయితే ప్రస్తుతం కేసు నమోదు చేశామని, పూర్తి వివరాలను సేకరిస్తున్నామని సీఎంకు నివేదించారు.



### ప్రత్యేక బృందాల ఏర్పాటు!


ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించాలని రేవంత్ రెడ్డి, ఆదేశించినట్లు తెలుస్తుంది, బాధిత బాలికకు న్యాయం జరిగేలా చూడాలని, ఇందు కోసం ప్రత్యేక విచారణ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో సాక్ష్యాలను సేకరించి, నివేదికను త్వరగా సమర్పించా లని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగాలని స్పష్టం చేశారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను ప్రతి శాఖ పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను ప్రతి శాఖ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదుకు అధికారులు పూర్తి సహకారం అందించాలని, ప్రతి శాఖలోని ఉద్యోగులను సభ్యత్వం నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలనిసూచించారు. ప్రతి శాఖకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి సభ్యత్వ నమోదు ప్రక్రియను పర్యవేక్షించాలని, ప్రతి శాఖకు లక్ష్యాలను నిర్ధారించి వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అధికారి స్వయంగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని సూచించారు.అత్యవసర సమయాల్లో రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి కనీసం సుమారు వెయ్యి సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్య, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఆర్ అండ్ బి తదితర శాఖలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. 200 మందికి పైగా ఉద్యోగులు ఉన్న శాఖలు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాల నమోదుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, సంబంధిత పాల్గొన్నారు.





# కోఆప్షన్ మెంబర్ మడుగు సాంబమూర్తి పై కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ దండు సారయ్య.

**అక్షర కలం / ఇల్లెందు**

ఇటీవల జరిగిన ఇల్లందు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన మడుగు సాంబమూర్తి 13వ వార్డు నుండి పోటీచేసి కోటి రూపాయలకు పైబడి ఖర్చుపెట్టినప్పటికీ తన చేతిలో ఓడిపోయారని, ప్రజల దీవెనలతో ఆశీస్సులతో ఎన్నికైన తనను అవార్డులో ఇబ్బంది పెట్టే నిమిత్తం మడుగు సాంబమూర్తి ఎమ్మెల్యే కోరం కనకయ్య అండ, ఆశీస్సులతో ఇల్లందు మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ పదవి సంపాదించి 13వ వార్డులో తనను భయభ్రాంతులకు గురి చేస్తూ అధికార కార్యక్రమంలో పాల్గొనీయకుండా, సమాచారాన్ని తెలియనీయ కుండా అధికార కార్యక్రమంలో తను తన భార్య వెంకటలక్ష్మి పాల్గొంటూ ప్రోటోకాల్ పాటించకుండా మానసిక వేధింపులకు, అవమానాలకు, భయ భ్రాంతులకు గురి చేస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీకి చెందిన 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య జిల్లా కలెక్టర్కు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. సోమవారం కౌన్సిలర్ దండు సారయ్య విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఆర్ఆర్ ప్యాకేజీకి సంబంధించి ప్రతి కుటుంబం దగ్గర లక్షలాది రూపాయలు వసూలు చేసి కోట్లాది రూపాయలు సంపాదించిన మడుగు సాంబమూర్తి, పలు దొంగతనాల కేసు లు , ఎస్సీ ఎస్టి, అట్రాసిటీ కేసు లు పోలీస్ స్టేషన్లో ఉన్నాయని, అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ప్రతి పనికి లంచం తీసుకోకుండా ఉండని మడుగు సాంబమూర్తి ఆర్ఆర్ ప్యాకేజీలో ఇండ్లు ఇప్పిస్తానని బానోతు పార్వతి వద్ద లక్షన్నర తీసుకున్నాడని, మరో ఆమె దగ్గర ఇందిరమ్మ కమిటీ సభ్యుడు 50,000 తీసుకున్నాడని, ఆర్ఆర్ ప్యాకేజీ లో వచ్చిన చెక్కులను ఇవ్వకుండా విత్ డ్రా చేసుకొని చెక్కులు రిజెక్ట్ అయ్యాయని పేర్కొంటూ బాధితులను మోసం చేస్తూ లక్షలాది రూపాయలతో పబ్బం గడుపుకుంటూ జీవిస్తున్న ఆయన దొంగే దొంగ అన్నట్టుగా ఉందని కౌన్సిలర్ దండు సారయ్య ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య అండ లేకపోతే ఆయనను పలకరించే వారే ఉండరని తెలిపారు. 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్ గా ఓడించిన తనకు మడుగు సాంబమూర్తి వల్ల ప్రాణభయం ఉందని ఈ విషయమై ఇల్లందు సిఐ,డిఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఎస్పీ కి సైతం ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మడుగు సాంబమూర్తి చేష్టల వల్ల 13వ వార్డులో అశాంతి నెలకొనే అవకాశం ఉందని దండు సారయ్య తెలిపారు. ప్రజలు ఆశీర్వదించి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ గా గెలిపించిన తన 13వ వార్డులో పారిశుధ్యం సమస్య నివారణకు, మంచినీటి సమస్య, వీధిలైట్లు, సైడ్ కాలువలు, నూతన రహదారులు, సంక్షేమ పథకాలు, వార్డు అభివృద్ధి పట్ల తన జోక్యం లేకుండా మున్సిపల్ సిబ్బంది, అధికారులు తన మాట వినకుండా కుట్రలు కుయుక్తులు పన్నుతు భయభ్రాంతులకు గురిచేస్తున్న కోఆప్షన్ మెంబర్ మడుగు సాంబమూర్తి పై అజాతశత్రువు, సౌమ్యుడు నిరంతరం ప్రజల అభివృద్ధి పట్ల కృషిచేసే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మడుగు సాంబమూర్తి ని నియంత్రణ చేయాలని, కౌన్సిలర్ గా తన బాధ్యతలకు అడ్డు రాకుండా చేయాలని, మానసిక వేధింపులకు, అవమానాలకు తావు ఇవ్వకుండా చూడాలని దండు సారయ్య ఎమ్మెల్యే కోరం కనకయ్యను అభ్యర్థించారు.



# హెచ్ వి పి వాక్సిన్ పై అవగాహన కల్పించాలి..... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్ /కొల్చారం మే 11( అక్షర కలం):-**

హెచ్ వి పి వాక్సిన్ పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో హెచ్ వి పి వాక్సిన్ పై, ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలపై, సి ఎస్ ఆర్ నిధులపై, ఉపాధి హామీ పథకం, జనగణన పై, సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 14 నుంచి 15 మధ్య వయస్సు గల బాలికలందరికి హెచ్ వి పి వ్యాక్సిన్ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వ్యాక్సిన్ పై ముందుగా అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని, వ్యాక్సిన్ వల్ల ఉపయోగాలను వివరించాలన్నారు.ఈనెల 13 నుంచి 21 వరకు జరిగే ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు పరీక్షలను ప్రశాంత వాతావరణంలో రాయడానికి కావలసిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. పరిశ్రమలు సి ఎస్ ఆర్ నిధులను సమాజ హితం కోసం అందించాలని పిలుపునిచ్చారు. ఐటిఐ, డిప్లమా, పాలిటెక్నిక్ విద్యార్థులు నేషనల్ అప్రెంటిషిప్ మేళాను సద్వినియోగంచేసుకోవాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ కార్మికుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వందరోజుల పని కల్పించి ఉపాధి కల్పించాలన్నారు. జనగణన లో ప్రజలందరి భాగస్వామ్యం చేయాలన్నారు. ఈరోజు నుంచి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభమైందని, దానిని సక్రమంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని మాధురి, మెడికల్ సూపరిండెంట్ సునీత దేవి, డి సి హెచ్ శివ దయాల్, తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రంలో రేవంత్ రెడ్డి..బండి సంజయ్ బంధం ఫెవికల్ బంధం..

-బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి



**జగిత్యాల మే 11 (అక్షర కలం)**

జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ భవన్ లో మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు... ఈ సమావేశంలో జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావా వసంత, నాయకులు పాల్గొన్నారు... ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ బేటి బచావో అని నినాదం చేస్తూ.. ఆడబిడ్డకు అన్యాయం చేసిన బండి సంజయ్‌ను పక్కన కూర్చోపెట్టుని ప్రధాని మోదీ మాట్లాడటం ఆశ్చర్యకరంగా ఉందని విమర్శించారు.. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై విమర్శలు చేశారు..బండి సంజయ్ తనయుడు భగీరథ చేసిన నేరానికి 20 ఏళ్ల శిక్ష పడుతుందన్నారు.. మైనర్ బాలికకు జరిగిన సంఘటన పై కనీసం రేవంత్ రెడ్డి హోమ్ శాఖ మంత్రిగా ఉండి పట్టించుకోవటంలేదన్నారు... నేరాన్ని కప్పిపుచే ప్రయత్నం చేసిన బండి సంజయ్ సైతం శిక్షార్హులవుతారన్నారు..... బండి సంజయ్ బాధ్యత రాహిత్యంతో నైతికంగా మంత్రిగా కొనసాగే హక్కు లేదన్నారు.....ఏ మాత్రం నైతిక విలువలు ఉన్న మంత్రి పదవికి రాజీనామా చేయాలని జీవన్‌రెడ్డి డిమాండు చేశారు...క్రమశిక్షణ గల కార్యకర్త గా ఎదిగిన నాయకుడిగా.. నీ కుటుంబాన్ని క్రమశిక్షణ నేర్పించలేనప్పుడు దేశానికి ఏం క్రమశిక్షణ నేర్పిస్తావని బండి సంజయ్ పై మండిపడ్డారు.... వాస్తవాలు మాట్లాడితే కరీంనగర్ లో ఎమ్మెల్యే నివాసం పై దాడి చేయించావని.. ఇదేనా నీ క్రమశిక్షణ అని జీవన్‌రెడ్డి విరుచుకుపడ్డారు..రాష్ట్రంలో రేవంత్ రెడ్డి..బండి సంజయ్ ది ఫెవికల్ బంధమన్నారు..రాష్ట్రంలో ఏ ఆడబిడ్డకు అన్యాయం జరిగిన న్యాయం జరిగే వరకు బీ ఆర్ ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు... మోదీ అండ ఉందని... రేవంత్ రెడ్డి కళ్ళకు గంతలు కట్టుకున్నాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో తప్పించుకునేందుకు రేవంత్‌రెడ్డి మాట్లాడటంలేదన్నారు.. భగీరథ్ పై ఉద్దేశ పూర్వకముగా నేరానికి అనుగుణమైన సెక్షన్లు పెట్టకుండా తప్పించిన ఎస్.హెచ్.ఓ. సస్పెండ్ చేయాలన్నారు.. ఆడబిడ్డ పై అఘాయిత్యం జరిగితే కనీసం పీసీసీ కనీసం ఖండించలేదన్నారు..

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు .. ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల మే 11 (అక్షర కలం)**

జిల్లా కేంద్రంలో, పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు, ఉన్నత వర్గాలకు మాత్రమే అందుబాటులో ఉండే సమ్మర్ క్యాంప్ లు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించడం వల్ల బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు. విద్యార్థులు అందరూ సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపులో ఏర్పాటు చేసిన అబాకస్, బాక్సింగ్, కాలిగ్రఫీ, ఆటలు, డాన్స్ తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ, ఎండాకాలం విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా సమ్మర్ క్యాంపు ఉపయోగపడుతుందని అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో పర్యావరణంపై విద్యార్థులకు కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చంద్రకళ, మున్సిపల్ కమిషనర్, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ రావు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆనందరావు, తపస్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు డిజిటల్ శక్తి

**మహమ్మదాబాద్/గండీడ్. మే 10 అక్షర కలం :**



అంగన్వాడీ సేవలను ఆధునిక సాంకేతికతతో మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. మహమ్మదాబాద్, గండీడ్ మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం శనివారం నంచర్ల గేట్ సమీపంలోని పల్లవి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి (టీఆర్ఆర్) ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామస్థాయిలో సేవలను వేగవంతం చేసేందుకు డిజిటల్ విధానాలకు పెద్దపీట వేస్తోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ, బాలింతల సంక్షేమం, పోషకాహార కార్యక్రమాల అమలులో ఈ స్మార్ట్‌ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుంటున్నారని కొనియాడారు. లబ్ధిదారుల వివరాల నమోదు, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణ, ఆరోగ్య సమాచార సేకరణ, ఆన్‌లైన్ నివేదికల పంపిణీ వంటి కార్యక్రమాలు ఇకపై మరింత సులభంగా నిర్వహించవచ్చని చెప్పారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..

### హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ :





**హైదరాబాద్ : మే 11, ( అక్షర కలం న్యూస్ ):**

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ధర్మపురి నియోజకవర్గంలోని బుగ్గారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా బుగ్గారం, గోపులాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా కాంటాలు పూర్తయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, హమాలీల సమస్య ఉంటే అదనంగా డబ్బులు చెల్లించి కొనుగోలు పూర్తి అయ్యేవిధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు నిత్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి కొనుగోలు వేగవంతం అయ్యే విధంగా చూడాలని మంత్రి సూచించారు. బుగ్గారం మండల కేంద్రంలో అదనపు ధాన్యం కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయాలని స్థానిక రైతులు మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లగా ఎందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గోపులాపూర్ గ్రామంలో రైతులు యూరియా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడిన మంత్రి ఖరీఫ్ సీజన్ కల్లా గోపులాపూర్ రైతులకు యూరియా పాయింట్ అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# జనగణనలో బీసీలకు 34వ కాలమ్ ఇవ్వాలి

### పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి
### మహబూబ్‌నగర్‌లోనే ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేయాలి
### ప్రధాని మోదీ సభకు ముందు గన్‌పార్క్ వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన
### మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

**మహబూబ్ నగర్, మే 10. అక్షర కలం :**

దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనగణనలో బీసీ కులగణనను మొదటి విడతలోనే చేర్చాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీల తరహాలోనే బీసీల కోసం ప్రత్యేకంగా 34వ కాలమ్ ఏర్పాటు చేసి వారి జనాభా, ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాలు, కుటుంబ వివరాలను నమోదు చేయాలని కోరారు. ప్రధానమంత్రి ఛ్షితీవఅసత్షు వీశీఐఱ తెలంగాణ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లోని +బఅ్రుఖతీఎ వద్ద ఆదివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారీ, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గుజ్జ కృష్ణ తదితరులతో కలిసి నల్లబ్యాడ్జీలు, నల్లజెండాలతో శాంతియుతంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో విద్య, ఉద్యోగాలు, ఆర్థిక, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే బీసీల అసలు సంఖ్య బయటపడాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సామాజిక న్యాయం పూర్తిస్థాయిలో అమలవుతున్న రాష్ట్రం తమిళనాడేనని పేర్కొన్నారు. జనగణనలో ఇప్పటికే 33 కాలమ్‌లు ఉన్నప్పటికీ బీసీల కోసం ప్రత్యేక కాలమ్ లేకపోవడం అన్యాయమని విమర్శించారు. బీసీల లెక్కలు అందుబాటులో లేకపోవడంతో అనేక రాష్ట్రాల్లో రిజర్వేషన్లకు సంబంధించిన నిర్ణయాలను కోర్టులు కొట్టివేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో సరైన వాటా రావాలంటే కులగణన తప్పనిసరి అని స్పష్టం చేశారు. దేశంలోని 80 కోట్ల బీసీల మద్దతుతోనే నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధానమంత్రి అయ్యారని, ఇప్పుడు మరోసారి అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో బీసీలకు హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. ప్రధానమంత్రి సభా వేదికపైనే 34వ కాలమ్ ఏర్పాటు చేసి బీసీల లెక్కలు కూడా తీసుకుంటామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో మహబూబ్‌నగర్ సభలో ఇచ్చిన హామీ మేరకు పాలమూరు--రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు జాతీయ హోదా కల్పించాలని కోరారు. పాలమూరు జిల్లాలో భారీ వలసలను అరికట్టేందుకు ఈ ప్రాజెక్టు కీలకమని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని ప్రకటించి, తర్వాత కొండలు అడ్డంగా ఉన్నాయనే కారణంతో ప్రాజెక్టును నిలిపివేయడం సరైంది కాదన్నారు. స్థల సేకరణలో సర్దుబాట్లు చేసి మీఖష్ట్రుఎబఎఝుస్త్రుతీ జిల్లాలోనే ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై గతంలో ప్రధానమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీశాయని, "చీకట్లో తెలంగాణ ఇచ్చారు", "తల్లిని చంపి బిడ్డను వేరు చేశారు" వంటి వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. తెలంగాణ ఏర్పాటును ఇండియా--పాకిస్తాన్ విభజనతో పోల్చిన కర్ణాటక ఎంపీ ుఠయఖుంజఱ ూబతీఝ వ్యాఖ్యలను ా ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్, విక్రమ్ గౌడ్, మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి..... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ప్రజలు సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన మనుబోలు రామారావు తన ఇంటికి వెళ్లే పంచాయతీ రోడ్డుకి ముళ్ళ కంప వేసి ప్రజా రహదారిని అడ్డగించడం గురించి ఫిర్యాదు చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మధిర మండలం వెంకటాపురం, వంగవీడు, సిరిపురం గ్రామాలకు చెందిన పలు రైతులు పాలవాగు తర్వాత వచ్చు భగవానుల పురం గ్రామం వెళ్ళు స్టేజి నుండి ఆర్ అండ్ బి రోడ్డు ఎడం ప్రక్కన వరద వెళుటకు వేసిన పైపులు గత ఏడాది డ్యామేజ్ అయ్యాయని, ఒకవైపు మాత్రమే మళ్లీ పైపులు వేసారని రెండోవైపు పూడ్చివేసారని దానివల్ల వర్షం పడినప్పుడు నీరు వాగు వైపుకు రావటం లేదని, పాత పైపులు తీయకపోతే తమకు చాలా నష్టం జరుగుతుందని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి ఈఈ ఆర్ అండ్ బి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం పట్టణానికి చెందిన పగిళ్ళ రాము తనకు దివ్యాంగుల కోటాలో మీసేవ సెంటర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడిఎంకు రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు డి. నాగరాజు ఖమ్మం నగరానికి చెందినటువంటి నిరుపేద దివ్యాంగుల కుటుంబానికి చెందిన పదిమంది దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ రెండవ జాబితాలో పరిశీలించి అర్హత మేరకు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955